




# అక్షరకలం

తెలుగు దినపత్రిక






సంపుటి : 17 సంచిక : 166 | 24-07-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


## ఇది మునిగిపోతున్న

# పడవ కాదు

- ఆనాడు అన్నవారికి ఈ రోజు సమాధానం
- లాభాల్లోకి వస్తున్న ఆర్టీసీ
- మరో మైలు రాయి అధిగమించిన మహాలక్ష్మి పథకం
- ఉచిత ప్రయాణాలు వినియోగించుకున్న రెండు కోట్ల మంది
- డిప్యూటీ సిఎం భట్టి

తాము మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పుడు మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ప్రతిపక్షాలు అన్నాయని, మునిగిపో తున్న పడవ కాదు అని ఈ రోజు బదులిచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. '200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.

వివరాలు 2లో..







## ప్రతి మండల కేంద్రంలో మండల

# సమైక్య భవనం

- అందోల్‌లో ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణం చేపడతాం
- గ్రామీణ మహిళలు స్వయంశక్తితో ఎదగాలి
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

వార్త 2లో

అందోల్ నియోజకవర్గంలో ప్రతి మండలానికి అన్ని సౌకర్యాలతో సమైక్య భవనాల నిర్మాణం చేపడతామని, ప్రభుత్వ స్థలాలు ఉన్నచోట వీటిని నిర్మిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం చౌటకూర్ మం డల పరిధిలోని ఎమ్మెస్ ఫంక్షనల్ లో నిర్వహించిన అందోల్ నియోజక వర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.



# ప్రశ్నిస్తే..ఆంక్షలా..

## రేవంత్ నిలదీసిన హరీశ్ రావు

వార్త 2లో




## ఉప రాష్ట్రపతి ఎన్నిక..ప్రక్రియను ప్రారంభించిన ఎలక్షన్ కమిషన్

వార్త 2లో



వార్త 2లో

## తెలంగాణా అంతటా వర్షాలు

### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు

## హస్తినలో రేవంత్ రెడ్డి



న్యూ ఢిల్లీ అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి నేటి ఉదయం హస్తినాకు వెళ్లారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్రం పంపిన బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందేలా అన్ని పార్టీల మద్దతు కూడగట్టడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలను ఈ టూర్ లో భాగంగా కలవనున్నారు.కాంగ్రెస్ పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో సీఎం భేటీ కానున్నా రు. రేపు సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన, బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ ఎంపీలకు ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి బీసీ రిజర్వేషన్ల బిల్లుపై లోక్ సభ, రాజ్యసభలో ఒత్తిడి చేయాలని కోరనున్నారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందంతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీని కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం విజ్ఞప్తి చేయనున్నట్లు సమాచారం.

# రాంకీలో పేలిన రియాక్టర్

## రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది



కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ తండా 2లోని రాంకీ వెస్ట్ మేనేజ్మెంట్ లో బుధవారం ఉదయం రియాక్టర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. తక్షణమే స్పందించిన సిబ్బంది ఫైర్ స్టేషన్ కు సమాచారం చేరవేయడంతో పాటు పరిశ్రమలో ఉన్న అగ్ని మాపక పరికరాలతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సంఘటన స్థలానికి ఫైర్ ఇంజిన్లు చేరుకుని వెంటనే మంటలను అదుపులోకి తెచ్చాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. స్తానిక విద్యార్థి నాయకుడు రాజేష్ మాట్లాడుతూ తరచూ రాంకీలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి రాంకీ సంస్థ ను దుండిగల్ నుండి తరలించాలని డిమాండ్ చేశారు.

# ప్రతి మండల కేంద్రంలో మండల సమైక్య భవనం

### అందోల్‌లో ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణం చేపడతాం

### గ్రామీణ మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

### కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**జోగిపేట, అక్షరకలం ప్రతినిధి**

అందోల్ నియోజకవర్గంలో ప్రతి మండలానికి అన్ని సౌకర్యాలతో సమైక్య భవనాల నిర్మాణం చేపడతామని, ప్రభుత్వ స్థలాలు ఉన్నచోట వీటిని నిర్మిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం చౌటకూర్ మం డల పరిధిలోని ఎమ్మెస్ ఫంక్షనల్ లో నిర్వహించిన అందోల్ నియో జక వర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా శక్తిని గుర్తించేందుకే ఈ విజయోత్సవాలన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్ర యాణం చేశారని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ప్రభుత్వం రూ.6680 కోట్లు ఖర్చు చేసిందన్నారు. జిల్లాలో రూ.972 కోట్ల డ్వాక్రా రుణాలు అందించామని, 5లక్షల స్కూల్ యూనిఫామ్స్ డ్వా క్రా మహిళలతో తయారు చేయించి విద్యార్థులకు అందించా మన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు తీసుకువచ్చిన ఘనత ఆనాడు, ఈనాడు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వానిదేన న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్ డీఈ పీడీ జ్యోతి, అందోల్ ఆర్డీవో పాండు, ఐకెపి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే..ఆంక్షలా..

### రేవంత్ నిలదీసిన హరీశ్ రావు

**హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి**

ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిత్యకృత్యంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో ఇచ్చారు. నేడు లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య పాలన అనే ఏడో గ్యారంటీని మరచి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారని మండి పడ్డారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు.. గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పుడు సుద్దపూస మాటలు, నీతులతో బోర్డులు పెట్టినంత మాత్రాన పాపపరిహారం కాదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రాజకీయం అంతా లైబ్రరీల చుట్టే జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీని సైతం లైబ్రరీకి తీసుకొచ్చి బూటకపు హామీలు ఇచ్చిన సంగతి మరిచిపోయారా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే అవి రాజకీయ వేదికలు కావు, గ్రంథాలయాలు అని గుర్తు వచ్చాయా అని నిలదీశారు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని మీ నాయకుడిని విద్యార్థులు నిలదీసినందుకు, ఈరోజు గ్రంథాలయాల్లో నిషేధాజ్ఞలు ఏర్పాటు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక విధంగా, అధికారం పక్షంలోకి రాగానే మరొక విధంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని తెలిపారు. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నిక..ప్రక్రియను ప్రారంభించిన ఎలక్షన్ కమిషన్

**న్యూ ఢిల్లీ అక్షరకలం ప్రతినిధి**

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికకు ప్రక్రియ నేటి నుంచి ప్రారం భమైందని కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు ప్రకటించిన విషయాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు గుర్తుచేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం.. ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ కి ఉందని స్పష్టం చేశారు సీఈసీ అధికారులు. ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను "ప్రెసిడెన్షియల్ అండ్ వైస్-ప్రెసిడెన్షియల్ ఎలెక్షన్స్ యాక్ట్, 1952" ప్రకారం రూపొందించిన "ప్రెసిడెన్షియల్ అండ్ వైస్-ప్రెసిడెన్షియల్ ఎలెక్షన్ రూల్స్, 1974" ద్వారా నిర్వహిస్తామని గుర్తుచేశారు సీఈసీ అధికారులు.ఈ ప్రక్రియను అనుసరిస్తూ.. భారత ఎన్నికల సంఘం ఇప్పటికే 2025 ఉపరాష్ట్రపతి ఎన్నికల సన్నాహాలను ప్రారంభించిందని తెలిపారు. ఈ సన్నాహక చర్యలు పూర్తయ్యాక, ఎన్నికల షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని అన్నారు. ప్రస్తుతానికి ప్రారంభించిన ప్రధాన సన్నాహక చర్యలను ప్రకటనలో పేర్కొన్నారు సీఈసీ అధికారులు. ఎలక్టోరల్ కాలేజ్ తయారీ ఇందులో లోక్‌సభ, రాజ్యసభలకు చెం దిన ఎన్నికైన సభ్యులతో పాటు నామినేట్ అయిన సభ్యులు కూడా ఉంటారని చెప్పుకొచ్చారు. రిటర్నింగ్ ఆఫీసర్/ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌లను ఖరారు చేస్తామని ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్‌ను ప్రకటిస్తామని సీఈసీ అధికారులు పేర్కొన్నారు. నెల రోజులలోనే ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించింది.

## తెలంగాణా అంతటా వర్షాలు

### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు

హైదరాబాద్ : తెలంగాణలో రెండుమూడు రోజులుగా వర్షాలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కుండపోత వర్షం కురుస్తోంది. రెండు రోజుల క్రితం కుండపోత వర్షంతో నగర ప్రజలు అతలాకుతలం అయ్యారు.అయితే, మంగళవారం అర్ధరాత్రి నుంచి వర్షం కురుస్తోంది. బుధ, గురువారాల్లో హైదరాబాద్ నగరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ ఉరుములు, ఈదురుగాలులతో అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.రాబోయే నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ కూడా జారీ చేసింది.ఇవాళ (బుధవారం) ఉదయం నుంచి రేపటి (గురువారం) ఉదయం వరకు అదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ను జారీ చేసింది.మిగిలిన జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.భారీ వర్షాలకు తోడు గంటకు 40 %-% 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అత్యంత భారీ వర్షాలు పడే జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున చెట్ల కింద నిలబడొద్దని, రైతులు సాయంత్రం వేళ పొలాల వద్దకు వెళ్లొద్దని అధికారులు సూచనలు చేశారు.మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో 9.1 సెంటీమీటర్లు, మంచిర్యాలీ జిల్లా నస్పూర్ లో 8.4 సెంటీమీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లిలో 7.5 సెంటీమీటర్లు, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో 7సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం ఒకటి ఏర్పడటం వల్ల రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

# ఇది మునిగిపోతున్న పడవ కాదు

### ఆనాడు అన్నవారికి ఈ రోజు సమాధానం

### లాభాల్లోకి వస్తున్న ఆర్టీసీ

### మరో మైలు రాయి అధిగమించిన మహాలక్ష్మి పథకం

### ఉచిత ప్రయాణాలు వినియోగించుకున్న రెండు కోట్ల మంది

### డిప్యూటీ సిఎం భట్టి



**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తాము మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పుడు మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ప్రతిపక్షాలు అన్నాయని, మునిగిపో తున్న పడవ కాదు అని ఈ రోజు బదులిచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. '200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగిందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసినట్లు చెప్పారు.

### ఆక్యుపెన్సీ రేషియో 97 శాతానికి పెరిగింది : మంత్రి పొన్నం ప్రభాకర్

ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాలుష్య రహిత హైదరాబాద్‌గా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోందన్నారు. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని చెప్పారు. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారన్నారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయని, దానిని పెంచుకుంటూ పోతున్నామన్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారన్నారు. నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమ్మతులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారన్నారు.

# ఉపరాష్ట్రపతి రాజీనామాపై తొలగని ఉత్కంఠ

### ఆ రోజు రాత్రి ధన్‌ఖడ్ రాష్ట్రపతిని కలిశారా

### జాతీయ మీడియాలో ఆశ్చర కథనాలు

### తదుపరి ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇసి దృష్టి

**న్యూఢిల్లీ,**



ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమాలను వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఆయన రాజీనామా వెనక లోతైన కారణం ఉంటుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అధికార బిజెపి మాత్రం ఎలాంటి వ్ఆయఖ్యలు చేయడం లేదు. అలాగే ధన్‌ఖడ్ కూడా తన రాజీనామాపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. మొత్తానికి ఈ సస్పెన్స్ ఇప్పట్లో తెరపడేలా లేదు. ఇదిలావుంటే అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన రాజీనామాకు ముందు ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం. సోమవారం రాత్రి ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది.సోమవారం రాత్రి 9 గంటలకు ధన్‌ఖడ్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ- అయ్యారని.. తన రాజీనామా లేఖను అందించారని సమాచారం. అరగంట తర్వాత తన రాజీనామా లేఖను 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. అయితే.. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించడం పలువురిని ఆశ్చర్యపరిచింది.ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి ధన్‌ఖడ్ రావడంపై రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది మొదట గందర గోళానికి గురైనట్లు- పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే వారి షెడ్యూల్ చాలా రోజుల ముందుగానే సిద్ధమవుతుంది. అయితే.. ఒక సీనియర్ రాజ్యంగ నేత ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా రాష్ట్రపతి భవన్‌లో కనిపించడం ఇటీవల ఇదే తొలిసారి కావొచ్చని పలువురు పేర్కొంటు-న్నారు. ఇక ధన్‌ఖడ్ రాకతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్రపతి భవన్ సిబ్బంది..చివరి నిమిషంలో వీరి భేటీకి అన్ని ఏర్పాట్లు- చేసినట్లు- సమాచారం. ఇక ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు ఇక రాజ్యసభను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నడపనున్నారు. ఈ క్రమంలో ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ ప్రారంభమైంది. ఎన్నిక నిర్వహించడానికి ఈసీ సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తోంది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది.ఉప రాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో.. తదుపరి ఆ పదవిని చేపట్టబోయే వారు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు- తెలుస్తోంది. ఎన్నికల పక్రియను కేంద్ర ఎన్నికల సంఘం మరో 24 గంటల్లోపే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ నెల రోజుల్లో పూర్తవుతుందని పార్లమెంట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఖాళీగా ఉన్న ఉప రాష్ట్రపతి పదవిని సాధ్యమైనంత త్వరలో భర్తీ చేస్తామని అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే.. రాజ్యాంగ నిబంధనల్లో నిర్దిష్ట కాలపరిమితి గురించి ప్రస్తావన లేదు. ఇక ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన తర్వాత ఆయనకు దిల్లీలోని లుటియన్స్‌లోని ప్రభుత్వ బంగ్లాను కేటాయిస్తారని సమాచారం. ఇక ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రకారం ఆయనకు భద్రత కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. పార్లమెంటు ఉభయ సభల్లోని సభ్యులు ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు పార్లమెంటు-లో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ- ఉంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులకూ ఓటుహక్కు ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులు ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బసీర్‌హాట్ సీటు ఖాళీగా ఉంది. రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయసభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనవారు మిగిలిన కాలానికి కాకుండా ఐదేళ్లపాటు పదవిలో ఉంటారు.



# ఎడారిలో ఒయాసిస్సు..దుబాయ్ అభివృద్ధి

## స్వాతంత్ర్య పోరాటంలో కొత్త పుంతలు

### ప్రజలను సమీకరించడంలో తిలక్ విజయం



**ముంబై,**

స్వాతంత్ర పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన స్ఫూర్తి ప్రదాత లోకమాన్య బాగంగాధర్ తిలక్.. ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకుని రావడంలో ఆయన కృతకృత్యులయ్యారు. 1856, జులై 23 మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో జన్మించారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన వినాయక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి స్వాతంత్ర్యోద్యమ కాంక్షను రగిలించారు. ప్రజలను వినాయక ఉత్సవాల పేరుతో సమీకరించారు. వారిలో విప్లవ చైతన్యాన్ని రగిలించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే ఇవాళ వినాయక చవితి ఉత్సవాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ప్రజల్లో ఐక్యతకు ఇవి ఎంతగానో దోమదపడ్డాయి. గాంధీజీ దృష్టిలో ఆయన 'ఆధునిక భారత నిర్మాత! నెహ్రూకాయన – 'భారత విప్లవ పిత!' అహింసతో మహాత్ముడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తే... 'ఆలోచన'తో భారతీయులను తట్టిలేపి, తెల్లవారి గుండెల్లో కల్లోలం సృష్టించి... భారతావని నుదిటిన స్వరాజ్య 'హక్కు' తిలకం దిద్దిన బుద్ధిజీవి... బాల గంగాధర్ తిలక్! మనం ఈరోజు వింటున్న ఆత్మనిర్భర్, మేకిన్ ఇండియాను వందేళ్ల కిందటే ఆకాంక్షించిన ఆ దార్శనికుడిగా తిలక్ పేరు గడించారు. ఆయనో తత్వవేత్త, గణితవేత్త, జర్నలిస్టు, రచయిత.. ఉద్యమ కారుడు. తిలక్ దృష్టిలో స్వరాజ్యమంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యం ఒక్కటే కాదు. సాంస్కృతిక, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా! సంస్కృతి, విద్య, మీడియా... మూడింటినీ మార్గాలుగా చేసుకొని ప్రజల్ని చైతన్య వంతులను చేయటానికి, భారత జాతీయ అస్థిత్వాన్ని పాదుకొల్ప టానికి కృషి చేశారు తిలక్. ఆత్మనిర్భర్ భారత్... నైపుణ్య భారత్, మేకిన్ ఇండియా...అంటూ ఇప్పుడు మనం ప్రతిరోజూ వినే ఈ పదాల్ని వందేళ్ళ కిందటే మంత్రించారు తిలక్! తన స్వదేశీ అర్థం కేవలం విదేశీ వస్తువులను బాయ్‌కాట్ చేయటమే కాదు... దేశీయంగా మనవాళ్ళు పారిశ్రామికవేత్తలుగా మారాలని, భారత్‌లో తయారీ రంగం విస్తరించాలని కోరుకునే వారు. ఆయనిచ్చిన ఈ స్ఫూర్తితోనే ఈశ్వర్‌దాస్ వర్షిణే పుణె దగ్గర గ్లాస్‌వర్క్స్ ఫ్యాక్టరీ ఆరంభించారు. ముంబైలో జంషెడ్‌జీ టాటాతో కలసి తిలక్ బొంబాయి స్వదేశీ సహకార స్టోర్స్ కంపెనీ మొదలెట్టారు. భారత్‌లో తయారయ్యే వస్తువులను ప్రోత్సహించటం ఈ కంపెనీ ప్రధాన కర్తవ్యం. ట్యుటికోరిన్‌లో చిదంబరం పిళ్ళై షిప్పింగ్ కంపెనీ తెరిచారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి అది తీవ్రమైన పోటీనిచ్చింది. చివరకు... మాండలే జైలులో ఉన్నప్పుడు రాసిన గీతారహస్య పుస్తకం అచ్చువేసేందుకు భారత్‌లో తయారైన కాగితాన్నే వాడాలని పట్టుబట్టారు.

## శ్రీశైలంలో వైభంగా ఆరుద్రోత్సవం

**శ్రీశైలం,**

శ్రీశైలంలో బుధవారం ఆరుద్రోత్సవాన్ని వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు వైభవంగా స్వర్ణ రథోత్సవం జరిగింది. వేకువజామున శ్రీమల్లికార్జున స్వామికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు స్వర్ణ రథంపై కొలువైన స్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా పూజలు చేసి అర్చకులు మంగళహారతులు సమర్పించారు. భక్తుల శివ నామస్మరణలు, కళాకారుల నృత్య సందడి నడుమ ఆలయ మాడ వీధుల్లో స్వామిఅమ్మ వార్లకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డీలర్ల ఖాళీల భర్తీకి డిమాండ్

**కామారెడ**

పలుచోట్ల రేషన్ షాపులకు డీలర్లు లేక పోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు సన్నబియ్యం సరఫరాతో రేషన్ షాపులకు ప్రజలు వస్తున్నారు. ప్రస్తుతం బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారు. డీలర్ కూడా బయోమెట్రిక్ పెట్టాలి. ఎవరి పేరిట షాపు ఉందో వారు బయోమెట్రిక్ చేస్తేనే ఆన్‌లైన్ ఓపెన్‌అవుతుంది. ఇన్‌చార్జి ఉన్న గ్రామాలతో పాటు, రెగ్యులర్‌గా ఉన్న గ్రామాల్లో ఒకే వ్యక్తి బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీకి ఆలస్యం అవుతోంది. ఇన్‌చార్జి ఉన్న షాపుల్లో 2, 3 రోజుల్లో బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ రోజుల్లో ఎవరైనా లబ్ధిదారులు లేకపోతే రేషన్‌తీసుకునే విలులేదు. స్థానికంగా డీలర్ ఉంటే ఉదయం, సాయంత్రం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. ఇటీవల పలు గ్రామాల ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రంగంలోకి దిగి ఖాళీల భర్తీకి పూనుకున్నారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి ఈ సమస్య ఉండగా..లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్‌చార్జి డీలర్లతోనే నెట్టుకొస్తుండగా..వెంటనే భర్తీ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 489 మంది డీలర్లు ఉన్నారు. గతంలో నియమాకమయిన డీలర్ చనిపోవటం, కొందరు వివిధ కారణాలతో వదిలేయటం, అక్రమాలకు పాల్పడిన దృష్ట్యా కొందరిని గతంలో తొలగించటంతో ఖాళీలు ఏర్పడ్డాయి. స్థానికులు పలుమార్లు డీలర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు.

## శ్రీశైలానికి పెరిగిన వరద ఉధృతి

### కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

**శ్రీశైలం,**

ఎగువ ప్రాంతాల నుంచి చేరుతున్న వరద నీటి కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి డ్యామ్‌లో చేరుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 91,812 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ఇక అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక స్పిల్ వే గేట్ ఎత్తి 27,52 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఎడమ గట్టు–, కుడిగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎడమగట్టు–నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు– నుంచి 31,870 క్యూసెక్కులు వరద దిగువకు వెళుతున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 883.80 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీ–ఎంసీలు కాగా, ప్రస్తుతం 208.72 టీ–ఎంసీల మేర నిల్వ ఉందని అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాలతోపాటు– ఎగువ ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. వర్షాలు ఇలాగే కొనసాగితే కృష్ణా నదికి వరద ఇంకా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

---

అక్కడి అభివృద్ధిలో భారతీయు పాత్ర

2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు

పెట్టుబడులకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్

ఆన్‌లైన్‌లోనే ఏకకాలంలో అనుమతుల ప్రక్రియ

ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు






**విజయవాడ,**

సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు– చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. ఇదే సందర్భంలో దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని, పట్టుదలకు అది నిదర్శనంగా నిలిచిందని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టు–కొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు– చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు–భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం అని తెలిపారు. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు–, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్ట–బడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. నేను జనవరిలో అబ్దులా బిన్‌ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు– చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇస్టోపియాను తీసుకువచ్చారు. డిఫరెంట్‌గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. '2024 నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఏఈకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం. జనవరి 1వ తేదీ నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఏపీ నుంచి పనిచేస్తుంది. మీరు ఇండియాలో పెట్టు–బడులు పెడితే అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తాం. మీరు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుంది. దుబాయ్, యూఏఈ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా బాగా పనిచేశాయి. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా నినాదం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ నినాదం. ఏపీకి యూనిక్ అడ్వాంటేజ్‌లు ఉన్నాయి. 1000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను రైల్వే ద్వారా కలిపేది విజయవాడ మాత్రమే. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన పోర్టుల ద్వారా కనెక్ట్ కావాలని అనుకుంటు–న్నాయి. ఏ ఇతర రాష్ట్రాలు పెట్టు–బడిదారులకు ఇంత బలాన్ని ఇవ్వలేదు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ, పోర్టులు ఉండటం అమ్మోనియా, గ్రీన్ ఎనర్జీలకు ఎంతో కీలకం అవుతాయి. మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీ నుంచి వస్తుంది. పాపికొండలు, అరకు వ్యాలీ, లంబసింగి లాంటి ప్రాంతాలు మదనపల్లి, అనేక దేవాలయాలు రాష్ట్రంలో ఉన్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి మక్కా వరకూ నేరుగా విమానం పంపుతాం. కమర్షియల్, హస్పిటాలిటీ–, టూరిజంలలో అనేక ఉపయోగాలు ఉన్నాయి. త్వరలోనే విశాఖకు గూగుల్ వస్తుందని.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటాసెంటర్ పెడుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ – యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారంగా ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# చెదిరిన అమెరికా కల

**నూరు సంవత్సరాలుగా కొనసాగుతున్న 'అమెరికా కల' 21వ శతాబ్దం మొదటి పాతికేండ్లలోనే కరిగిపోతుందని ఎవరూ ఊహించలేదు. 1980లో మొదలైన గ్లోబలైజేషన్ 2010 వరకూసాగిందని అంచనా. ప్రపంచీకరణ నేపథ్యంలో భారతీయుల 'డాలర్ డ్రీమ్స్' అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో విడత పాలనలో ఇంత వేగంగా ముగిసిపోతాయని ఎవరూ భావించలేదు.ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఇటీవల విడుదల చేసిన ప్రకటన అమెరికా వెళ్లాలనుకుంటున్న విదేశీ పౌరులను నిరుత్సాహపరుస్తోంది. ఈ ఏడాది మే నెల ఒకటిన అమెరికాలో ఒక భారతీయ మహిళ 1,200 డాలర్ల విలువైన వస్తువులను ఒక ప్రఖ్యాత మాల్ నుంచి డబ్బులు చెల్లించకుండా తీసుకుపోయే ప్రయత్నం చేస్తుండగా పట్టుబడిన వీడియో ఈమధ్య వైరలైంది. అమెరికాలో చోరీ, దౌర్జన్యం వంటి నేరాలకు పాల్పడేవారి వీసాలను రద్దు చేస్తామని భారత పర్యాటకులను ఇక్కడి ఎంబసీ ఓ ప్రకటన ద్వారా హెచ్చరించింది. అమెరికా యూనివర్సిటీల్లో ఈ వసంత కాల (ఫాల్) ప్రవేశాల్లో భారత విద్యార్థుల సంఖ్య 70 శాతం తగ్గిపోయిందని వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.అమెరికాలో ఇప్పుడు విదేశీయుడెవరైనా వీసా గడువు దాటి బస చేస్తే అరెస్టు, పది సంవత్సరాల పాటు ఆ దేశంలో అడుగుపెట్టకుండా నిషేధం విధిస్తారని తాజా ఉదంతాలు చెబుతున్నాయి. ఐర్లాండ్‌కు చెందిన ఒక ఐటీ నిపుణుడు థామస్ కిందటేడాది అమెరికా వెళ్లి మూడు నెలల గడువు దాటి అదనంగా మూడు రోజులు ఉన్నాడు. దీంతో ప్రత్యేక వీసా గడువు అతిక్రమించి మూడు రోజులు ఎక్కువ ఉన్నాడనే కారణంతో థామస్‌ను నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో విదేశీ పర్యాటకుల వీసా కాలపరిమితి ఉల్లంఘనలను చూసీచూడనట్టు పోవడం ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలు అనుసరించే ధోరణి.**

అలాంటిది స్వేచ్ఛా స్వాతంత్ర్యాల స్వర్గంగా సగర్వంగా చెప్పుకొనే అమెరికా తన గడ్డపై బస చేసే విదేశీ పౌరుల విషయంలో ఇంత కటువుగా వ్యవహరించడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది.'వలసదారుల రాజ్యం'గా పేరొందిన అమెరికాలో గత పదేండ్లుగా విదేశీయుల బసకు సంబంధించిన వీసా, ఇమ్మిగ్రేషన్ నియమ నిబంధనలను కఠినతరం చేయడం, ఏకపక్షంగా అమలు చేసే ప్రక్రియలు కొనసాగుతున్నాయి. 1960ల మధ్యలో అమెరికా తన ఇమ్మిగ్రేషన్ నిబంధనలను సరళతరం చేసినప్పటి నుంచీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలుగు డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు సహా ఇతర రంగాలకు చెందిన జనం పెద్ద సంఖ్యలో అక్కడికి పోవడం పెరుగుతూనే ఉంది.ప్రపంచీకరణ నేపథ్యంలో, ఇంకా వై2కే సమస్యతో తెలుగు ప్రాంతాల వారికి అమెరికాలో ఉపాధి అవకాశాలు అనూహ్య రీతిలో పెరిగాయి. కొత్త శతాబ్దంలో ఏపీ విభజన జరిగిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల నుంచి యువతీయువకులు అమెరికా పోవడం ఇంకా వేగం పుంజుకుంది. ఈ నేపథ్యంలో ఇటీవల అమెరికా విధానాల్లో వస్తున్న మార్పులు తెలుగు ప్రజానీకానికి ఆందోళన కలిగిస్తున్నాయి. జనాభా లెక్కల వివరాల సేకరణకు సంబంధించిన అమెరికా సెన్సస్ బ్యూరో గణాంకాల ప్రకారం.. అమెరికాలో తెలుగు వారి జనాభా గత మూడు దశాబ్దాల్లో విపరీతంగా పెరిగింది. 20వ శతాబ్దం మధ్య నుంచి ఇప్పటి వరకూ అమెరికాలో నాలుగు తరాల తెలుగు జనం, ఇంకా ఇటీవల వెళ్లిన తెలుగు విద్యార్థుల సంఖ్య అన్ని అంచనాలను మించిపోయింది. తెలుగు వారి జనాభా 2024



జూన్ నాటికి 12.30 లక్షలకు పెరిగిందని, 2016లో ఈ సంఖ్య 3,20,000 మాత్రమేనని సెన్సస్ బ్యూరో వివరాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా జనాభాలో భారతదేశం నుంచి వలసొచ్చి స్థిరపడిన వారి సంఖ్య ఇప్పుడు ఒకటిన్నర శాతమని అంచనా. అన్ని దేశాల నుంచి వలసొచ్చిన జనంలో ఇండియా వాటా ఆరు శాతంగా ఉంది. భారతీయులు అమెరికాలో చట్టాల ప్రకారం నడుచుకునే అత్యంత ఆదర్శప్రాయమైన 'వలసవర్గం'గా పేరు సంపాదించారు. ఈ లెక్కన అమెరికా వీసా నియమ నిబంధనల అమలులో వస్తున్న మార్పులు అత్యంత దారుణమనే భావన బలపడుతోంది.

## తుది జట్టులోకి లియామ్ డాసన్

ఇంగ్లండ్, భారత్ జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా నాల్గో టెస్టు ఈనెల 23న (బుధవారం) మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో ప్రారంభం కానుంది. ఇప్పటికే సిరీస్‌లో 2–1 ఆధిక్యంలో ఉన్న ఇంగ్లండ్, ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను సంపాదించుకోవాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యంతోనే తన తుది జట్టులో కీలక మార్పులు చేసింది. గత మ్యాచ్‌లో గాయపడిన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్‌ను ఎంపిక చేసింది. ఎనిమిదేళ్ల విరామం అనంతరం డాసన్ టెస్టు జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వడం గమనార్హం. అతను చివరిసారిగా 2017లో నాటింగ్‌హామ్ వేదికగా దక్షిణాఫ్రికాతో టెస్టు ఆడగా, 2016లో భారత్‌కి వ్యతిరేకంగా చెన్నైలో తన టెస్టు అరంగేట్రం చేశాడు.ఇప్పటి వరకు మొత్తం మూడు టెస్టులు ఆడిన డాసన్, 7 వికెట్లు తీశాడు. బ్యాటింగ్ లో 66 పరుగులు చేశాడు. గత కొన్నేళు ్లగా టీ20 లీగ్‌ల్లో రాణిస్తున్న అతడు, ఇప్పుడు టెస్టు వేదికపై భారత్ బ్యాటర్లను ఎంతవరకు బెంబేలెత్తిస్తాడో చూడాలి.

ఇక ఫోర్త్ టెస్టు కోసం ఇంగ్లండ్ ప్రకటించిన తుది జట్టు:
జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), లియమ్ డాసన్, క్రిస్ వోక్స్, బ్రైడాన్ కార్సే, జోఫ్రా ఆర్చర్.

# మాంచెస్టర్‌లో టెస్ట్‌లో బుమ్రా ఆడతాడా?



బుధవారం భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది. అయితే కీలక ఆటగాళ్లు గాయపడటంతో టీమిండియా తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బుమ్రా ఆడతాడా లేడా? ఆకాశ్ దీప్ గాయం నుంచి కోలుకున్నాడా? తుది జట్టు ఎలా ఉండబోతుంది? అనే ప్రశ్నలు అభిమానులకు తలెత్తుతున్నాయి. అయితే మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు మాట్లాడిన భారత పేసర్ మహమ్మద్ సిరాజ్ .. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాడు. ఈ టెస్టులో బుమ్రా ఆడతాడా లేడా అన్న ప్రశ్నపై అటు టీమ్ మేనేజ్‌మెంట్ గానీ, కెప్టెన్, కోచ్ ఎవరూ స్పందించలేదు. కానీ మీడియాతో మాట్లాడుతూ సిరాజ్ తనకు తెలియకుండానే అప్‌డేట్ ఇచ్చేశాడు. బుమ్రా మాంచెస్టర్ టెస్టులో తప్పకుండా ఆడతాడని చెప్పుకొచ్చాడు. ఈ విషయంలో ఎలాంటి అనుమానం అవసరం లేదని స్పష్టం చేశాడు. ఇదే సమయంలో గాయపడ్డ ఆకాశ్ దీప్ పూర్తిగా కోలుకున్నాడా? లేడా అన్న ప్రశ్నకు సైతం సిరాజ్ బదులిచ్చాడు. అతడు ఇప్పుడిప్పుడే మళ్లీ బౌలింగ్ చేస్తున్నాడని.. ఫిజియోలు పరీక్షించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. పిచ్, జట్టు అవసరాల దృష్ట్యా మాంచెస్టర్ టెస్ట్‌కు తుది జట్టు ఎంపిక ఉంటుందని సిరాజ్ అన్నాడు. కాగా నితీశ్ కుమార్ రెడ్డి గాయంతో దూరం కాగా.. అతడి ప్లేసులో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఆకాశ్ దీప్ ప్లేసులో అన్షుల్ కాంబోజ్‌ను ప్లేయింగ్ లెవెన్‌లోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. కరుణ్, సాయి సుదర్శన్‌లలో ఒకరు తుది జట్టులో ఉండనున్నారు. జులై 23న మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.



# టెస్టు క్రికెట్ చరిత్రలో సంచలం

### సంచలన మార్పులకు సిద్ధమైన ఐసీసీ

### 12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు

### డబ్ల్యూటీసీ 2027- 29 నుంచి

### అమలయ్యే అవకాశం

### ఈ ఏడాది చివరకల్లా పూర్తి స్థాయి నిర్ణయం

టెస్టు క్రికెట్ చరిత్రలో ఐసీసీ సంచలన మార్పులకు సిద్ధమైంది. 12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు నిర్వహించాలని యోచిస్తోంది. జై షా నేతృత్వంలో సింగపూర్ వేదికగా జరిగిన సమావేశంలో ఐసీసీ టెస్టు క్రికెట్‌పై దృష్టి పెట్టింది. సంజోగ్ గుప్తా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరినాటికి సిఫార్సులు చేయనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్లు డివిజన్–1లో ఉండే అవకాశం ఉంది. రాబోయే మూడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 133 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యంత విప్లవాత్మక మార్పు దిశగా అడుగులు వేస్తోంది. టెస్టు క్రికెట్‌ను రెండు గ్రూపులుగా విభజించేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఐసీసీ ఛైర్మన్ జై షా , సీఈఓ సంజోగ్ గుప్తా నేతృత్వంలో జరిగిన తొలి వార్షిక సర్వసభ్య సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరి నాటికి ఐసీసీకి సిఫార్సులు సమర్పించనుంది. మొత్తం 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించనున్నారు. అందులో ఒకదాంట్లో ఆరు, మరోదాంట్లో ఆరు లెక్కన రెండు డివిజన్లుగా విభజించి టెస్టు క్రికెట్ ఆడించనున్నారు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)లో ప్రస్తుతం తొమ్మిది జట్లు మాత్రమే పాల్గొంటున్నాయి. డబ్ల్యూటీసీ 2027–29 సైకిల్ నుంచి రెండు గ్రూపులు ఆడనున్నాయి. ఐపీఎల్ బ్రాడ్‌కాస్టర్ జియోస్టార్ నుంచి ఇటీవల ఐసీసీకి వచ్చిన సంజోగ్ గుప్తా ఈ వర్కింగ్ గ్రూప్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నాడు. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సీఈఓ రిచర్డ్ గోల్డ్, ఆస్ట్రేలియా క్రికెట్ సీఈఓ టాడ్ గ్రీన్బర్గ్ కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉండటం విశేషం. ఈ రెండు డివిజన్ల విషయం కూడా 2024 జనవరిలో మహిళల యాషెస్ సిరీస్ సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మధ్య చర్చల్లో వచ్చిందే. ముఖ్యంగా ఆస్ట్రేలియా ఈ కొత్త ఫార్మెట్‌కు ఎక్కువ ఆసక్తి చూపుతోంది. భారత్, ఇంగ్లండ్



ఆస్ట్రేలియా జట్లతో మూడు సంవత్సరాలకు రెండు సార్లు ట్రై సిరీస్ ఆడించేలా కూడా ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ ప్రకారం భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో పాటు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు డివిజన్ –1లో ఉండే అవకాశం ఉంది. డివిజన్ –2లో పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్‌తో పాటు ఐర్లాండ్, అఫ్ఘనిస్తాన్, జింబాబ్వే జట్లు డివిజన్ –2లో ఉండనున్నాయి. అయితే ఈ ప్రతిపాదన ముందుకు వెళ్లాలంటే 12 ఐసీసీ ఫుల్ మెంబర్స్‌లో 2/3వ వంతు మద్దతు కచ్చితంగా కావాలి. సింగపూర్ వేదికగా జరిగిన ఈ సమావేశంలో రాబోయే మూడు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండే ఆతిథ్యం ఇవ్వనున్నట్లు



నిర్ణయం తీసుకున్నారు. రానున్న డబ్ల్యూటీసీ ఫైనల్ భారత్‌లో నిర్వహించాలని కోరినప్పటికీ అది నెరవేరలేదు. ఈ సమావేశంలోనే టీ20 ఛాంపియన్స్ లీగ్/ వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌పై కూడా చర్చలు జరిగినా ఇంకా పూర్తి స్థాయిలో అధికారిక ప్రతిపాదన రాలేదు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# మూడో పేసర్ గా టీమిండియాలోకి అరంగేట్రం..!!

భారత వర్ధమాన ఏస్ పేసర్ అన్షుల్ కాంభోజ్ లక్కు తలుపు తట్టినట్లుగానే ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈనెల 23 నుంచి ఇంగ్లాండ్ తో ప్రారంభమయ్యే నాలుగో టెస్టులో తను టెస్టు అరంగేట్రం చేయడం ఖాయంగా కనపడుతోంది. ఆ మ్యాచ్ ఆడితే, టీమిండియా తరపున తన తొలి మ్యాచ్ కానుంది. సడెన్ గా ముగ్గురు పేసర్లు గాయపడటంతో అన్షుల్ కు టీమిండియాలోకి ఎంట్రీ సులభమైంది. తొలుత అర్షదీప్ సింగ్ నెట్ లో గాయపడటంతో నాలుగో టెస్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఆకాశ్ దీప్ తొడ కండరాల గాయంతో అసౌకర్యంగా ఉండటంతో అతను మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డు లో జరిగే నాలుగో టెస్టులో ఆడటం డౌట్ గా మారింది. మూడో టెస్టులో కీలక మూడు వికెట్లు పడగొట్టిన పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ నితీశ్ రెడ్డి.. గాయంతో మొత్తానికి సిరీస్ కు దూరం కావడం కూడా అన్షుల్ ఎంట్రీకి రంగం సిద్ధం చేసింది. శనివారమే జట్టుతో చేరిన అన్షుల్.. ఆదివారం మాంచెస్టర్ ఫుట్ బాల్ టీమ్ తో ఆడిన భారత జట్టులో సభ్యునిగా ఉన్నాడు. ఇక సోమవారం జరిగిన ట్రైనింగ్



సెషన్లో తీవ్రంగా కసరత్తు చేశాడు. ముఖ్యంగా కొత్తబంతితో ముమ్మరంగా సాధన చేసి, సరైన లైన్ అండ్ లెంగ్త్ లో బౌలింగ్ చేసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో హెడ్ కోచ్ గౌతం గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ లతోపాటు పేసర్లు జస్ ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, శార్దూల్ ఠాకూర్ లతో ముచ్చటించాడు. అలాగే కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, శుభమాన్ గిల్ కు బౌలింగ్ కూడా చేస్తూ, చాలా బిజీగా కనిపించాడు. దీంతో తను నాలుగో టెస్టులో ఆడటం ఖాయంగా మారిందని చెప్పవచ్చు.తొడ కండరాల గాయంతో బాధపడుతున్న ఆకాశ్ దీప్ కూడా ఫిట్ నెస్ టెస్టులో పాల్గొన్నాడు. ఆ తర్వాత కాసేపు బౌలింగ్ చేస్తూ కనిపించాడు. కాసేపు బౌలింగ్ చేసినప్పటికీ, అతను కాస్త అసౌకర్యంగా కనిపించాడు. అలాగే ప్రసిధ్ అప్పుడప్పుడు ప్రాక్టీస్ చేసినప్పటికీ, తను జట్టు ప్రణాళికల్లో ఉన్నట్లు కనిపించలేదు. దీంతో నాలుగో టెస్టుకు వీరిద్దరూ దూరమవడం ఖాయంగా కనిపిస్తోంది. భారత బౌలింగ్ దళాన్ని పరిశీలించినట్లయితే జస్ ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ కచ్చితంగా ఆడనున్నారు. వీరికి తోడుగా అన్షుల్ అరంగేట్రం ఖాయంగా కనిపిస్తోంది. అయితే పిచ్ స్వభావాన్ని పట్టి, కుల్దీప్ యాదవ్ ను తీసుకునే అవకాశముంది. మరోవైపు నాలుగో పేసర్ కావాలనుకుంటే వాషింగ్టన్ సుందర్ ను తప్పించి, అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్ ను ఆడించే అవకాశాలను తోసిపుచ్చలేమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది.

# నాలుగో టెస్ట్ కోసం భారత జట్టు ఇదే..

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ, ఆకాశ్ దీప్, కుల్‌దీప్ యాదవ్, అన్షుల్ కాంబోజ్.



# భారత్ మమ్మల్ని చూసి భయపడుతోంది

## హ్యారీ బ్రూక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం ప్రారంభం కానుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ జట్టు 2-1 ఆధిక్యంలో ఉంది. అయితే ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎప్పటిలాగే భారత ఆటగాళ్లను రెచ్చగొట్టే విధంగా టెస్ట్ మ్యాచ్‌లు ప్రారంభం కావడానికి ముందే మాట్లాడటం భారత అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. ఇంగ్లాండ్ జట్టులో దూకుడుగా ఆడే ఆటగాడిగా పేరున్న హ్యారీ బ్రూక్.. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'ఇండియా మమ్మల్ని చూసి భయపడుతుంది' అని అన్నాడు. నాలుగో టెస్ట్‌కు ముందు ఈ వ్యాఖ్యలు భారత్ అభిమానుల్లో



ఆగ్రహాన్ని రేపుతున్నాయి.ఈ విషయంపై హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. "ఇకపై మేము మంచి పిల్లల్లా మైదానంలో ప్రవర్తించం. క్రికెట్ గౌరవాన్ని కాపాడాలని మేము ప్రయత్నించాం. కానీ భారత ఆటగాళ్లు మా జట్టు ఆటగాళ్లను టార్గెట్ చేసి దాడి చేశారు. దాన్ని మేము డ్రెస్సింగ్ రూమ్ నుంచి చూశాం. దీని తర్వాత మరుసటి రోజు మేము ఏమి చేయాలో నిర్ణయించుకున్నాం. చివరి ఇన్నింగ్స్‌లో భారత్ వైపు దూసుకుపోవాలని నిర్ణయించుకున్నాం. మా ప్రవర్తన కారణంగా భారత జట్టు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. అది తక్కువ స్కోరైనప్పటికీ, పిచ్ బ్యాటింగ్ చేయడానికి కష్టంగా ఉంది. దీని వల్ల భారత ఆటగాళ్లు నిలబడలేక తమ వికెట్లు కోల్పోయారు. దీని ద్వారా మేము గెలిచాం. ఈ సిరీస్‌లో మేము ఆడే అన్ని మ్యాచ్‌లు చివరి రోజు, చివరి గంట వరకు వెళ్తున్నాయి. చాలా మంది మమ్మల్ని ఈ సిరీస్ చాలా అద్భుతంగా ఉందని అభినందిస్తున్నారు." అని హ్యారీ



బ్రూక్ పేర్కొన్నారు. "నాతో మాట్లాడిన చాలా మంది వారు చూసిన వాటిలో లార్డ్స్ మ్యాచ్ అత్యుత్తమమైనది అని చెప్పారు. కాబట్టి మిగిలిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల కోసం మేము చాలా ఎదురుచూస్తున్నాం. క్రికెట్‌లో ఎప్పుడూ మైదానంలో 11 మంది ఆటగాళ్లకు, ఇద్దరు ఆటగాళ్లకు మధ్యే పోరాటం. ఇలాగే క్రికెట్ పెరిగింది. రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా మాకు చాలా పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనికి కారణం మమ్మల్ని చూసి వారు భయపడటమే. మేము చాలా పెద్ద లక్ష్యాన్ని చేరుకోగలమని వారు భావించారు. ఇది మాకు అనుకూలంగా మారింది. దీని ద్వారా మా ఆత్మవిశ్వాసం పెరిగింది" అని హ్యారీ బ్రూక్ చెప్పాడు.



# ఆసక్తికరమైన గణాంకంలో ముందున్న జడేజా, కేఎల్ రాహుల్

భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత జట్టులో కీలక ఆటగాళ్లుగా ఉన్న రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ ఒక ఆసక్తికరమైన గణాంకంలో ముందున్నారు. ప్రస్తుత భారత టెస్ట్ జట్టులోని ఆటగాళ్లలో ఇంగ్లాండ్‌పై అత్యధిక టెస్టు పరుగులు సాధించిన జాబితాలో ఈ ఇద్దరు టాప్-2లో నిలిచారు. ఇది వారిద్దరి నిలకడైన ప్రదర్శనకూ, ఇంగ్లాండ్ గడ్డపై వారి పోరాట పటిమకూ నిదర్శనం. భారత టెస్ట్ జట్టులో రవీంద్ర జడేజా కేవలం బౌలర్‌గా మాత్రమే కాకుండా, బ్యాటింగ్‌లోనూ తన విలువను నిరూపించుకుంటున్నారు. ముఖ్యంగా గత కొన్ని సిరీస్‌లుగా అతను బ్యాటింగ్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఇంగ్లాండ్‌పై జడేజా టెస్టుల్లో నిలకడగా పరుగులు సాధిస్తూ వస్తున్నాడు. దిగువ ఆర్డర్‌లో వచ్చి జట్టుకు ఎన్నో కీలకమైన పరుగులు అందించాడు. అతని బ్యాటింగ్ టెక్నిక్, ఒత్తిడిలో నిలబడే సామర్థ్యం ప్రశంసనీయం. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో కూడా జడేజా బ్యాట్‌తో చాలా కీలకమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో, భారతదేశం విజయం కోసం 193 పరుగులు ఛేదించాల్సి ఉండగా, 112 పరుగులకే 8 వికెట్లు కోల్పోయినప్పుడు, జడేజా ఒంటరి పోరాటం




చేసి 61 పరుగులు (నాటౌట్) సాధించాడు. ఇది అతని పోరాట పటిమకు నిదర్శనం. ఇంగ్లాండ్ గడ్డపై 1000 టెస్ట్ పరుగులు పూర్తి చేయడానికి జడేజా కేవలం 58 పరుగుల దూరంలో ఉన్నాడు, తద్వారా సర్ గార్ఫీల్డ్ సోబర్స్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడుకేఎల్ రాహుల్ గత కొన్నేళ్లుగా భారత టెస్ట్ జట్టులో కీలకమైన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఓపెనర్‌గా, మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌గా అతను తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. ఇంగ్లాండ్‌పై రాహుల్ టెస్టుల్లో అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ గడ్డపై అతని బ్యాటింగ్ చాలా మెరుగుపడింది. బంతిని ఆలస్యంగా ఆడటం, సరైన షాట్ ఎంపిక చేసుకోవడం అతని బలాలు. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో కూడా రాహుల్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటికే రెండు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీతో 375 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్‌లో టెస్టుల్లో 1000 పరుగులు సాధించిన నాల్గవ భారతీయుడిగా నిలవడానికి కేఎల్ రాహుల్ కేవలం 11 పరుగుల దూరంలో ఉన్నాడు. గతంలో సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. నిజానికి, ఈ ఇద్దరు ఆటగాళ్లు ప్రస్తుత టీం ఇండియా జట్టులో ఇంగ్లాండ్ పై అత్యధిక టెస్ట్ పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో టాప్-2లో ఉన్నారు. అదే సమయంలో, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ కూడా అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. కాబట్టి మాంచెస్టర్ టెస్ట్ తర్వాత ఈ జాబితాలో ఏ ఆటగాడు ముందుకు వస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. ప్రస్తుతం, రవీంద్ర జడేజా ఇప్పటివరకు ఇంగ్లాండ్ పై 1358 పరుగులు చేశాడు. ఇది అతన్ని ఈ జాబితాలో అగ్రస్థానానికి తీసుకువచ్చింది. అతని తర్వాత, కేఎల్ రాహుల్ 1330 పరుగులతో రెండవ స్థానంలో ఉండగా, రిషబ్ పంత్ (1206 పరుగులు), శుభ్మాన్ (1199 పరుగులు), యశస్వి జైస్వాల్ (945 పరుగులు) కూడా ఈ జాబితాలో ఉన్నారు. మాంచెస్టర్ టెస్ట్‌లో, ఇద్దరు ఆటగాళ్ళు ఈ రికార్డును తమ సొంతం చేసుకోవాలని చూస్తున్నారు. తన ఆల్ రౌండ్ సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన జడేజా, ఈ జాబితాలో తన ఆధిక్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ముందుకు వస్తాడు. అదే సమయంలో, కేఎల్ రాహుల్ ఇటీవల బ్యాటింగ్‌లో మెరుగుపడటం, అతని సంయమనంతో కూడిన ఆట అతన్ని ఈ రేసులో బలమైన పోటీదారుగా చేస్తుంది. మాంచెస్టర్‌లో రాహుల్ జడేజాను వెనుకబడి ఉంచుతాడా లేదా జడేజా నంబర్-1గా ఉంటాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ చెరో 300 కి పైగా పరుగులు సాధించారు. రాహుల్ 3 మ్యాచ్‌లలో 6 ఇన్నింగ్స్‌లలో 375 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 1 హాఫ్ సెంచరీ ఉన్నాయి. అదే సమయంలో, రవీంద్ర జడేజా 3 మ్యాచ్‌లలో 6 ఇన్నింగ్స్‌లలో 327 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను వరుసగా 4 హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. ఇటువంటి పరిస్థితిలో, టీం ఇండియా సిరీస్‌లో తిరిగి రావాలంటే, ఈ ఇద్దరు ఆటగాళ్ల బ్యాట్‌లు బాగా రాణించడం చాలా ముఖ్యం.



# అభినయాల తారకి.. అక్షర నీరాజనం..

**చారడేసి కళ్లు.. వంకీల జుట్టు.. అన్నింటికి మించిన అభినయం.. ఆమెను గొప్పనటిని చేశాయి. వెండితెరపై వెలుగొందిన తార.. కృష్ణుడు అంటే ఎన్టీఆర్ ఎలాగో, సత్యభామ అంటే జమునే మన మదిలో మెదులుతారు. మిస్సమ్మ చిత్రంలో అమాయకత్వం.. పండంటికాపురంలో రాణీ మాలినీదేవి.. మూగమనసులలో గౌరమ్మ.. గుండమ్మ కథలో పెంకిపిల్ల.. ఇలా అనేక పాత్రలు ఆమె అద్భుత అభినయానికి అద్దంపడతాయి. నాటితరం తెలుగు ప్రేక్షకుల్లో ఆమె అభిమానులు అనేకమంది.. ఆమె స్టైయిల్‌ను ఫాలో అయిన నాటి మహిళలు ఎందరో.. తెలుగు చిత్ర పరిశ్రమలో కథానాయకులుగా రాణించినవాళ్లు ఎంతోమంది ఉన్నారు. అందులో కొందరు మాత్రమే తమదైన కళా ప్రతిభను ప్రదర్శించి, తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అలాంటి నటీమణుల్లో మణిపూస జమున. ఆమె మాతృభాష తెలుగు కాకపోయినా, తెలుగింటి అమ్మాయిగా ప్రేక్షకుల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోయారు.తండ్రి వ్యాపారరీత్యా మకాం దుగ్గిరాలకు మార్చారు. అక్కడే జమున హైస్కూలు విద్యాభ్యాసం మొదలైంది. చదువులోనే కాదు.. ఆటపాటల్లోనూ జమున ఫస్టే. అంతరజిల్లా పాటల పోటీల్లో జమునకు ప్రథమ బహుమతి వచ్చింది. అప్పటి**





**నుంచీ నటన, గానం, సంగీతంపై ఆమె మక్కువ ఏర్పడింది. 'ఛలో ఢిల్లీ' నాటకంలో వసుంధర పాత్ర పోషించారు. అప్పట్లో కమ్యూనిస్టుల ప్రాభవం.. ప్రజానాట్యమండలిగా వర్ధిల్లుతున్న దశ. ఆ సమయంలో గరికపాటి రాజారావుగారు జమునతో 'మా భూమి' నాటకంలో కమల చెల్లెలుగా కీలకపాత్ర వేయించారు. ఆమె నటనను చూసి, సినీ పరిశ్రమకూ రాజారావుగారే పరిచయం చేశారు. బుర్రకథ పితామహుడు నాజర్ ఆధ్వర్యంలో జమున శిక్షణ తీసుకొన్నారు. సంగీతం అంటే జమునకు మక్కువ. చిన్నప్పుడే హార్మోనియం, వీణ నేర్చుకొన్నారు.**

సినీ అరంగేట్రం..

దుగ్గిరాలకు చెందిన శ్రీమన్నారాయణకు చిత్రసీమతో అనుబంధం ఉంది. ఆయన కొన్ని చిత్రాల్లో నటించారు. ఆయన సిఫార్సు మేర 'జై వీర భేతాళ' అనే జానపద చిత్రంలో కథానాయికగా జమునకు అవకాశం వచ్చింది. అందులో గుమ్మడి కథానాయకుడు. స్కూలు ఫైనల్ పరీక్షల్ని సైతం పక్కన పెట్టి, అమ్మానాన్నలతో మద్రాస్ బయల్దేరింది జమున. 'జై వీర భేతాళ'లో మంచి వేషమే. ఈ సినిమాతో కెరీర్ మలుపు తిరుగుతుందనుకున్నారు జమున. కానీ దురదృష్టవశాత్తూ ఆ చిత్రం మధ్యలోనే ఆగిపోయింది. అయితే.. జమున నిరాశ పడలేదు. ఆ విషయం ఆమె ఎక్కడా ప్రస్తావించేవారు కాదు. ఆ వెంటనే ప్రజానాట్యమండలికి చెందిన గరికపాటి రాజారావు నిర్మించిన 'పుట్టిల్లు'లో ఛాన్స్ వచ్చింది. ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే 'వద్దంటే డబ్బు' ఆఫర్ వచ్చింది. అయితే ఈ రెండు చిత్రాలూ బాక్సాఫీసు దగ్గర బోల్తా పడ్డాయి. తొలి సినిమా ఆగిపోవడం, రెండు చిత్రాలు ఫ్లాప్ అవ్వడంతో జమున కెరీర్ ఏమవుతుందోనని అనుకున్నారు. కానీ 'మా గోపీ' చిత్రం ఆర్థికంగా విజయం సాధించడంతో పాటు జమునకూ మంచిపేరు తెచ్చింది. 'నిరుపేదలు', 'మిస్సమ్మ', 'వదిన గారి గాజులు', 'అంతా మనవాళ్లే' ఇలా వరుస విజయాలతో జమున చిత్రసీమలో ఒక వెలుగు వెలిగారు. ఏ పాత్రకైనా జమున సరితూగుతుందన్న గుర్తింపు తెచ్చుకొన్నారు. 'దొంగరాముడు', 'తెనాలి రామకృష్ణ', 'మూగ నోము', 'రాము', 'బొబ్బిలి యుద్ధం', 'నాదీ ఆడజన్మే', 'పూల రంగడు', 'రాముడు – భీముడు'... ఇలా ఒకటా రెండా, పదుల సంఖ్యలో సినిమాలన్నీ సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. అన్నపూర్ణ, జగపతి, సురేశ్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థలన్నింటిలోనూ జమున చిత్రాలు చాలానే చేశారు. ఎన్టీఆర్‌తో ఏకంగా 31 చిత్రాల్లో జమున కథానాయికగా నటించారు. దాదాపు అవన్నీ హిట్లే. అన్నింట్లోనూ రకరకాల పాత్రలు చేయడం వైవిధ్యభరితంగా జమున పేరొందారు. అలా జమున కెరీర్ నాన్‌స్టాప్‌గా దూసుకుపోయిందనే చెప్పాలి.

## పదేళ్లుగా కథనాయికగా..

కథానాయికగా పదేళ్లు చిత్రసీమలో ఉండడం ఓ అరుదైన ఘనత. దానికి కారణం.. విభిన్నమైన పాత్రలు, విలక్షణమైన నటన. అల్లరి అమ్మాయిగా, పొగరుబోతు గృహిణిగా, అమాయకపు ఇల్లాలిగా ఇలా అన్ని పార్శ్వాలూ పలికించారు. సత్యభామ పాత్రలకు ఆమెదే పేటెంట్. సత్యభామ పాత్రని ఎలా చేయాలో భావి తరాలకు ఆమె ఓ పాఠం నేర్పించి వెళ్లారు. 'వినాయక చవితి'లో తొలిసారి సత్యభామ అవతారం ఎత్తారు జమున. అందులో ఆ పాత్ర సాత్వికంగానే ఉంటుంది. 'శ్రీకృష్ణ తులాభారం'లో మాత్రం సత్యభామగా జమున విశ్వరూపం చూడొచ్చు. 'సత్యభామ పాత్రని నువ్వు చేయలేవు..' అని హితులు, శ్రేయోభిలాషులు ఆమెను వెనక్కిలాగే ప్రయత్నం చేస్తే ఓ ఛాలెంజ్‌గా స్వీకరించి, ఆ పాత్రని రక్తికట్టించారు. అప్పటి నుంచీ.. సత్యభామ పాత్రంటే జమున గుర్తుకురావడం పరిపాటి. 'పండంటి కాపురం'లో రాణీ మాలినీదేవి.. పాత్ర జమున కెరీర్‌లో మరో కలికితురాయి.

ట్రెండ్ ఫాలోయర్..

పెద్దింటి అమ్మాయిగా రాణీమాలినీ దేవిగా ఆమె చూపించిన దర్పం.. ఇంకెవ్వరికీ సాటి రాదు. జమున కట్టు బొట్టు కూడా కొత్తగా కనిపిస్తాయి. ఆమె కళ్లకు పెట్టుకునే కాటుక దగ్గర నుంచి, ఆమె చీర కట్టుకూ అప్పట్లో ఎంతోమంది అభిమానులు. 'జమున చీరలొచ్చారు' అంటూ వస్త్ర దుకాణాల దగ్గర బోర్డులు పెట్టేవారంటే.. ఆ రోజుల్లో జమున క్రేజ్‌ని ఎంతుందో అర్థం చేసుకోవొచ్చు. ఆమె స్టైయిల్‌ను హావభావాలతో సహా నాటి మహిళలు ఫాలో అయ్యేవారంటే అతిశయోక్తి కాదు.



ఆమె మాట తీరు, ఆ దర్పం అన్నీ ఆమె అభిమానులు చాలామంది అనుకరించేవారు.

## ఇష్టాయిష్టాలు..

జమునకు కుక్కలంటే చాలా ఇష్టం. ఆమె ఇంట్లో ఎప్పుడూ ఓ అరడజను బుజ్జి కుక్కలు తిరుగుతూ ఉంటాయి. దాదాపు తన జీవిత కాలంలో దాదాపుగా వంద కుక్కపిల్లల్ని పెంచుకొన్నారావిడ. ఆమెకు వెన్న, మీగడ అంటే ఎంతో ఇష్టం. తన స్నేహితుల దగ్గరికి ఆమె ఎప్పుడు వచ్చినా.. వారు ఆమె దగ్గరికి వచ్చినా వెన్న, మీగడ తీసుకుని వస్తారు. ఆమెకు అవి అంటే అత్యంత ప్రీతిపాత్రం.

## విభేదాలు..సర్దుబాట్లు..

'భూకైలాస్' చిత్రం షూటింగ్‌లో జరిగిన ఓ సంఘటన కారణంగా ఎన్టీఆర్, ఏయన్నార్ జమునతో కలసి నటించకూడదని నిర్ణయించుకొన్నారు. ఆ తర్వాత మూడేళ్ల పాటు వీరి ముగ్గురి మధ్య మాటలే లేవు. 'గుండమ్మ కథ' చిత్రంతో వీరి మధ్య రాజీ కుదిరింది. ఎన్టీఆర్, ఏయన్నార్, జమున లను ఒకచోట కూర్చో బెట్టి రాజీ కుదిర్చింది చక్రపాణి. అక్కినేని సరసన గుండమ్మ కథ చిత్రంలో నటించిన జమున ఈ ఒప్పందంలో భాగంగా నందమూరితో 'గులేబకావళి కథ' చిత్రంలో నటించారు. అలాగే అక్కాచెల్లెళ్లలా ఉండే సావిత్రితో కూడా ఎవరో గిట్టనివాళ్లు తగాదాపెట్టారని, ఏడాదిపాటు మాట్లాడుకోలేదనీ, ఆ తర్వాత మళ్లీ కలిసిపోయామని జమున ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అలాగే తమిళ చిత్రసీమలో జయలలితతోనూ రిహార్సల్స్ సందర్భంలో గొడవపడినా, ఆమె నటన చూసి, ఫిదా అయినట్లు జమున ఒక సందర్భంలో చెప్పారు.

## కొత్త హీరోలతోనూ..

హీరోయిన్‌గా అగ్ర స్థానంలో ఉన్న తరుణంలో కూడా కొత్త హీరోల సరసన నటించడానికి జమున అభ్యంతరం చెప్పేవారు కాదు. కైకాల సత్యనారాయణ తొలి చిత్రం 'సిపాయి కూతురు'లో జమునే హీరోయిన్. అలాగే రమణమూర్తి తొలి చిత్రం 'ఎమ్మెల్యే'లో కూడా జమున కథానాయికగా నటించారు. అలాగే హరినాథ్ తొలిచిత్రం 'మా ఇంటి మహలక్ష్మి'లో జమునే కథానాయిక. వీరి తర్వాత తరంలో కృష్ణంరాజు విలన్ వేషాల నుంచి హీరో పాత్రలు వేయడం మొదలుపెట్టినప్పుడు ఆయన సరసనా జమున నటించారు. సాధారణంగా హీరోయిన్లకు కెరీర్ చాలా తక్కువ. నిత్యం పోటీని ఎదుర్కొంటూ కొంతకాలం తర్వాత తెర మరుగవుతుంటారు. కానీ జమున విషయం అలా కాదు. ఎన్టీఆర్, ఏయన్నార్‌తో ప్రారంభించి, తర్వాతి తరం హీరోలు కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు, రామకృష్ణతో కూడా ఆమె నటించారు. హాస్య చిత్రాల కథానాయకుడు చలం సరసన 'మట్టిలో మాణిక్యం' సినిమాలో జమున హీరోయిన్‌గా నటించడం ఆ రోజుల్లో సంచలనం. దాదాపు పాతికేళ్లు హీరోయిన్‌గా కొనసాగి, జమున చరిత్ర సృష్టించారు.

## ఆ పాట నాడు గొప్ప క్రేజ్..

ఎన్టీఆర్, కృష్ణ హీరోలుగా నటించిన 'దేవుడు చేసిన మనుషులు' చిత్రంలో 'తొలిసారి నిన్ను చూశాను నేను' పాటలో జమున ఇచ్చిన అప్పియరెన్స్ అప్పట్లో పెద్ద క్రేజ్. అందులో హీరో అమ్మాయిలతో ఎక్కువగా తిరుగుతుంటాడు. అలాంటి క్యారెక్టర్ పక్కన ఎందుకు చేశావంటూ జమున విమర్శలు సైతం ఎదుర్కొన్నారు. ఆ సమయంలో కృష్ణ, జమున 'మమత' చిత్రంలో కలసి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కొడైకెనాల్‌లో జరుగుతున్నప్పుడు 'దేవుడు చేసిన మనుషులు' చిత్రం పాటలో నటించమని కృష్ణ అడిగితే జమున కాదనలేకపోయారని ఒక సందర్భంలో ఆమె చెప్పారు.

బహుభాషా నటి..

జమున కన్నడ అమ్మాయి అయినా.. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో కూడా నటించారు. ఆ చిత్రాలు కూడా ఘన విజయాలందుకున్నాయి. తమిళ మహానటులు ఎంజీఆర్, శివాజీ గణేశన్, జెమినీ గణేశన్ వంటి వారితో జమున నటించి, ఆకట్టుకున్నారు. 'పణం పడుత్తుం పాడు' (1954), చిత్రంతో కోలీవుడ్‌కు పరిచయమయ్యారు. 'మిస్సియమ్మ(మిస్సమ్మ)', తెనాలి రామన్, తంగమలై రహస్యం, తిరుట్టు రామన్, నాళయతీర్పు వంటి పలు విజయవంతమైన చిత్రాలు జమున నటించినవే. క్యారెక్టర్ నటిగా 'తూంగాదే తంబి తూంగాదే' చిత్రంలో కమల్‌హాసన్‌కు తల్లిగా నటించారు. అప్పట్లో తమిళ పరిశ్రమలో హీరోలకు సమానంగా పారితోషికం పొందిన సావిత్రి తర్వాత ఆ స్థాయిలో అందుకున్న నటి జమునే.

మూడేళ్ల పాటు ఇద్దరు అగ్ర హీరోలు జమునని దూరం పెట్టారు. ఆ సమయంలో జమున బాలీవుడ్‌పై దృష్టి పెట్టారు. అక్కడ 12 చిత్రాల్లో నటించారు. 'మిలన్' చిత్రం ఆమెకు ఎంతో పేరు తీసుకొచ్చింది. ఈ సినిమాకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు వచ్చింది. అప్పుడే చాలామంది ముంబైకి మకాం మార్చేయమని జమునకు సలహా ఇచ్చారు. అందుకు ఆమె సమ్మతించలేదు. తెలుగు చిత్రసీమని వదల్లేదు. 'గుండమ్మ కథ'తో జమున హవా మళ్లీ మొదలైంది. కథానాయికగా కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే తిరుపతిలో జువాలజీ లెక్చరర్‌గా పనిచేస్తున్న రమణారావుని వివాహం చేసుకొన్నారు జమున. పెళ్లి తరవాత కూడా పదేళ్ల పాటు కథానాయికగా అగ్ర స్థానంలోనే ఉన్నారు. అందుకు భర్త సహకారం చాలా ఉందని ఆమె ఒక సందర్భంలో చెప్పారు. ఆ తరవాత కొడుకు వంశీకృష్ణ, కూతురు స్రవంతి పుట్టారు. అటు పిల్లల్ని చూసుకొంటూ, ఇంటి వ్యవహారాలు చక్కబెట్టుకొంటూ, సినిమాల్లోనూ జమున రాణించారు.

## నా కూతుర్ని చూసి గర్వపడుతుంటా!




స్రవంతి ప్రపంచస్థాయి కళాకారిణిగా రాణిస్తుంది. అమ్మగా ఇంతకంటే సంతోషం ఏం కావాలి? ఐ లవ్ హర్. మనవడూ అమ్మ దారిలోనే గుర్తింపు తెచ్చుకుంటున్నాడు అని ఆమె కూతురు, మనవడు గురించి సగర్వంగా చెబుతారామె.

## కలకాలం కళాకారిణిగా..




కళాకారుల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎనలేని సేవలు చేశారు జమున. రాష్ట్రమంతా తిరిగి పదివేల మంది కళాకారుల వివరాలు సేకరించారు. వాళ్లకు ఇళ్లస్థలాలు మంజూరు చేయడంలో కృషి చేశారు. కొన్ని కాలనీలకు 'జమున' పేరు పెట్టడం ఆమె కృషికి నిదర్శనం.



అక్షరకలం
తెలుగు దినపత్రిక







# ఎన్టీఆర్ కోసం కథం సిద్ధం చేస్తున్న బాబీ

టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నీకల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది. చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హాల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది. ఇప్పుడు అంతే స్థాయి హై యాక్షన్ తో పవర్ఫుల్ స్టోరీ రాస్తున్నాడట బాబీ. గతంలో వీరి కంబోలో వచ్చిన జై లవ కుశ సూపర్ హిట్ గా నిలిచింది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన బాబీతో సినిమాను ఎప్పుడు చేస్తాడనేది ఇప్పుడు చర్చ.



# పెద్ది మూవీ కోసం విలేజ్ సెట్

'ఉప్పెన'తో సెన్సేషనల్ డెబ్యూ ఇచ్చిన బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో రామ్‌చరణ్‌తో పెద్ది మూవీ తెరకెక్కుతోంది. కథకు ప్రధానమైన సన్నివేశాలు విజయనగరం నేపథ్యంలో చిత్రీకరించాల్సి ఉంది. అయితే అక్కడి వాతావరణం షూటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో, ఆ సీన్లను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ వేసి తీయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సెట్ కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు- సమాచారం. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామా కాగా, ఇందులో రామ్ చరణ్ ఒక క్రికెటర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన చిన్న గ్లింప్స్‌కి అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. కథ, లుక్ విభిన్నంగా ఉండనుందని తెలుస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ట్యూన్స్ రెడీ అయ్యాయని సమాచారం. మాస్ నేపథ్యంలో సాగే కథకు రెహమాన్ ఇచ్చే మ్యూజిక్ ఎంతగా ఎలివేట్ చేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ- జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చిన ఆమె, వెంటనే రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేసింది. ఇక 'పెద్ది' కోసం రామ్ చరణ్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాడు.. ఇటీ-వల ఆయన జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# హరిహరవీరమల్లు బుకింగ్స్ ఓపెన్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం జూలై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఏపీలో టికెట్ బుకింగ్స్ మొదలవ్వగా.. తాజాగా తెలంగాణలో కూడా అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా టికెట్లు అందుబాటులో ఉన్నాయి. బుక్‌మైషోలో కూడా బుకింగ్స్ ఓపెన్ అవుతాయని చిత్రయూనిట్ తెలిపింది.




# హరిహరవీరమల్లు హీరోలు ఆ ఇద్దరే


## మనసు విప్పిన దర్శకుడు క్రిష్

ఇద్దరు లెజెండ్స్ వల్లే 'హరి హర వీరమల్లు' సాధ్యమైందని దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అన్నార . ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మొదట క్రిష్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన స్థానంలో జ్యోతికృష్ణ దీన్ని పూర్తి చేశారు. తాజాగా దీనిపై క్రిష్ మౌనం వీడారు. మరో రెండు రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ఇప్పుడు ఈ వీరమల్లు ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాడు. నిశ్శబ్దంగా కాకుండా ఓ గొప్ప ఆశయంతో చరిత్రను ప్రజల ముందుకు తీసుకురానున్నాడు. ఈ చిత్రం ఇద్దరి లెజెండ్స్ వల్లే సాధ్యమైంది. వారు సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలోనూ ఎందరికో స్ఫూర్తి. వారిలో ఒకరు పవన్ కళ్యాణ్..మరొకరు నిర్మాత ఎఎం రత్నం అని అన్నారు. అసాధారణ శక్తికి రూపం వస్తే అది పవన్ అవుతుంది. ఆయన నిత్యం రగిలే అగ్నికణం. ఎందరికో ఆదర్శం. 'హరి హర వీరమల్లు'కు ప్రాణం పోసింది ఆయనే. ఆయన ఈ చిత్రానికి వెన్నెముక వంటి వారు. ఇక మరో వ్యక్తి నిర్మాత ఏఎం రత్నం.. భారతీయ సినీ రంగంలో తనకంటూ గొప్ప అనుభవాలను పోగేసుకున్న శిల్పి. ఎంతో విశ్వాసంతో దీన్ని నిర్మించారు. ఇలాంటి సామర్థ్యం, పట్టుదల చాలా అరుదుగా ఉంటాయి. ఆయన అచంచలమైన నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. నాకెంతో ఉత్సాహాన్నిచ్చిన ప్రాజెక్టలలో ఈ సినిమా ఒకటి. ఎన్నో జ్ఞాపకాలను ఇచ్చింది.

# ఉస్తాద్ భగత్ సింగ్‌లో మరో హీరోయిన్

## శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక

పవన్ కల్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'శ్లోక' పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది. గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.





# నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా?

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖార్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్వలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు

తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.

# పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

**ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన**

**ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం**

**200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం**

**హైదరాబాద్,**

గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా వెళ్తున్నారు. ఉద్యోగాలు, షాపింగ్, దేవాలయాలు... ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు. ఆర్టీసీ ఉంటుందా అని కూడా అనుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి వస్తుంది. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం, నియామకాలు చేస్తున్నాం అని మంత్రి పొన్నం తెలిపారు. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది.ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు- బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# గాయాలతో కీలక ప్లేయర్లు దూరం!

**ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ లకు గాయాలు**

**ఫిట్ నెస్ సాధించని రిషబ్ పంత్**

**దారుణంగా విఫలమవుతున్న కరుణ్ నాయర్**

**భారత్ కనీసం డ్రా చేసుకోవడం కష్టమే!!**

**మాంచెస్టర్ లో నేటినుండి నాలుగో టెస్టు**

భారత్, ఇంగ్లాండ్ మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం ప్రారంభం కానుంది. ఇప్పటివరకూ జరిగిన మూడు టెస్టుల్లో 2 ఆతిథ్య ఇంగ్లాండ్ నెగగ్గా, భారత్ ఒక మ్యాచ్ లో విజయం సాధించింది. ఇప్పుడు రెండు జట్లు మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో తలపడనున్నాయి. అయితే రికార్డులు భారత్ కు అంత సానుకూలంగా లేవు. భారత జట్టు ఇప్పటివరకూ మైదానంలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా నెగ్గలేదు. ఇటీవల రెండో టెస్టులోనే అదే మాట వినిపించింది. కానీ యువ ఆటగాళ్లతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. నాలుగో టెస్టు జరగనున్న మాంచెస్టర్ లోనూ అదే సీన్ రిపీట్ చేయాలని టీమిండియా భావిస్తోంది. లేకపోతే నాలుగో టెస్ట్ ఓడితే భారత్ సిరీస్ చేజారిపోతుంది. ఓవైపు తర్వాత టెస్టులో విజయాల గురించి కంటే ఎవరు గాయపడ్డారు, ఎవరు అందుబాటులో ఉంటారు అనేది హాట్ టాపిక్గా మారింది. ఇప్పటికే గాయంతో ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ ఈ టెస్టుకు అందుబాటులో ఉండరు. రిషబ్ పంత్ విషయానికొస్తే ఫిట్ నెస్ లేదు. భారత్ లో అరుదైన ఆటగాడిగా ఉన్న ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ దారుణంగా విఫలమవుతున్నాడు. ఇలా ఆడితే జట్టు విజయాలు కాదు కదా, కనీసం డ్రా చేసుకోవడం కష్టమే.నాల్గవ టెస్ట్‌లో రిషబ్ పంత్ ఆడటం కష్టమని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతడు ఫిట్ నెస్ సమస్యతో బాధ పడుతున్నాడు. ఒకవేళ మాంచెస్టర్ టెస్టులో పంత్ బరిలోకి దిగితే కేవలం బ్యాటర్‌గా ఆడనున్నాడు. ధ్రువ్ జురెల్ కీపింగ్ బాధ్యతలు తీసుకునే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్ ఓపెనింగ్ చేస్తూ జట్టుకు మంచి స్కోర్లు అందిస్తున్నారు. ఆ తర్వాత నెం.3లో కొత్త కుర్రాడు సాయి సుదర్శన్‌కు అవకాశం దొరుకుతుంది. అయితే, రిషబ్ పంత్ ప్లేయింగ్ ఎలెవన్ లో కాకపోతే వీరిలో ఒకరికి జట్టులో చోటు దక్కుతుంది. మాంచెస్టర్ టెస్ట్‌లో శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్‌లలో ఎవరికి ఛాన్స్ అనేది ప్రశ్నగా మారింది. వాస్తవానికి, పిచ్ మీద గడ్డి ఉంది. అంటే ఇక్కడ ఫాస్ట్ బౌలర్లకు పిచ్ నుంచి సహకారం దొరుకుతుంది. కానీ సుందర్ మూడవ టెస్ట్‌లో బాగా రాణించాడు. దీనిని మనం విస్మరించలేము. కనుక సుందర్ ప్లేయింగ్ లెవన్ లో చోటు దక్కించుకుంటే శార్దూల్ కు మరోసారి నిరాశే.ఫస్ట్ క్లాస్ క్రికెట్లో ఓ మ్యాచ్ ఇన్నింగ్స్ లో 10కి 10 వికెట్లు తీసిన ఘనత అన్షుల్ కంబోజ్ సొంతం. ఇంగ్లాండ్ లో ఆటగాళ్ల గాయాలు, ప్రస్తుత పరిస్థితిని చూస్తే ఈ యువ ఫాస్ట్ బౌలర్‌కు అరంగేట్రం చేసే అవకాశం దొరుకుతుందని మాజీ క్రికెటర్లు సైతం భావిస్తున్నారు. ఆకాష్ దీప్ మ్యాచ్ ఫిట్‌గా లేకపోతేనే కంబోజ్ ప్లేయింగ్ లెవన్ లో భాగమవుతాడు. ఆకాష్‌దీప్ పూర్తిగా ఫిట్‌గా ఉంటే, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం వాయిదా పడుతుంది.

నాల్గవ టెస్ట్ కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ అంచనా:

యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), జడేజా, శార్దూల్ ఠాకూర్/ వాషింగ్టన్ సుందర్, సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా , అన్షుల్ కంబోజ్/ ఆకాష్‌దీప్.

# నటుడు రానాకు ఇడి మరోమారు నోటీసులు

**ఆగస్ట్ 11న హాజు కావాలని ఆదేశం**

**హైదరాబాద్,**

ఇడి రానాకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 11వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, రానాతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మిలకు కూడా ఇడి నోటీసులు ఇచ్చింది. ప్రకాశ్ రాజ్ జూలై 30న, విజయ్ ఆగస్టు 6న, లక్ష్మి ఆగస్టు 13న విచారణకు రావాలని స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలంటూ సినీ నటుడు రానా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను కోరిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. బుధవారం రానా ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంది. ముందస్తు కార్యక్రమాలు, షూటింగ్‌ల వల్ల బుధవారం విచారణకు హాజరు కాలేనని, తనకు కొంత గడువు కావాలని రానా.. ఈడీని కోరారు. ఆయన చేసిన అభ్యర్థనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు స్పందించారు. ఆగస్టు 11న కచ్చితంగా విచారణకు రావాలంటూ తెలిపారు. మరోవైపు సినీ నటు-లు ప్రకాశ్‌రాజ్ ఈ నెల 30న, విజయ్‌దేవరకొండ ఆగస్టు 6న, మంచులక్ష్మి ఆగస్టు 13 తేదీల్లో విచారణ నిమిత్తం తమ ఎదుట హాజరుకావాలంటూ ఈడీ అధికారులు ఇప్పటికే తమ నోటీసుల్లో పేర్కొన్నారు. ఇంకా పలువురు సెలెబ్రిటీలు, యూట్యూబర్లకు నోటీ-సులు జారీ చేసి విచారించనున్నారు. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌ల కారణంగా అనేకమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయా యాప్‌లపై కేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ కలిపి విచారించే ఉద్దేశంతో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ప్రస్తుతం ఈ అంశంపై సిట్ విచారణ జరుపుతుండగా... మరోవైపు ఇదే కేసులో నిధుల మళ్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

**మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం**

**హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడి**

**హైదరాబాద్,**

హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రిన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు... ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీ-ని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ- డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు- కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

**పరిష్కారం వెదకాలని ప్రభుత్వానికి ఆదేశం**

**న్యూఢిల్లీ,**

తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది. గతేడాది మాత్రం పిటీషనర్లకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీ-షన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.

-------------

# యస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం




**రంగారెడ్డి జిల్లా**

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గంలోని యస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండల కేంద్రంలో విజయవంతమైన బందు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యారంగ సంస్థల పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ కోసం సమగ్ర చట్టం చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యస్ ఎఫ్ ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోటూరి చరణ్ గౌడ్, రేశ్వంత్,యస్ ఎఫ్ ఐ మొయినాబాద్ మండల నాయకులు ప్రశాంత్ అంకుష్ కె విష్ణువర్ధన్ బోడ వివేక్ సాయి కమల్ ప్రణీత్ మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వసతి గృహాల బాట పట్టిన ప్రత్యేక అధికారులు

**విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల పరిశీలన**

**జిల్లా కలెక్టర్ కు నివేదిక**

**జయశంకర్ భూపాలపల్లి**

జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక అధికారులు హాస్టళ్లను సందర్శించారు. విద్యార్థులకు భోజనం, ఉండేందుకు వసతి,హాస్టల్ శుభ్రత, తాగునీరు,విద్యుత్ సరఫరా, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై అధికారులు పరిశీలన నిర్వహించారు.విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు హాస్టల్ వంటగదులు,భోజన క్రమం, ఆరోగ్య నిబంధనలు, హాజరు పట్టికలు, మరుగుదొడ్లు, మంచినీటి పరిస్థితిని పరీక్షించారు.అవసరమైన మార్పులు,మెరుగుదలలపై వివరాలతో కూడిన నివేదికను కలెక్టర్ కు సమర్పించనున్నారు.ప్రతి వసతి గృహం విద్యార్థులకు సురక్షితంగా,ఆరోగ్యంగా,శుభ్రంగా విద్యాభ్యాసానికి అనువుగా ఆహ్లాదకరంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు మూకుమ్మడిగా హాస్టళ్ల బాట పట్టారు.విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం సహించొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.

# మానవత్వాన్ని చాటుకున్న శివారెడ్డి

**తండ్రి మృతితో ఇబ్బందులు పడుతున్న కూతుర్లకు చేయూత**

**30 వేల ఫిక్స్ బాండ్ అందజేత**

**తల్లి సుగుణాన్ని పునికి పుచ్చుకున్న కుమారుడు**

**పెన్ పహాడ్**

సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు గార్లపాటి స్వర్ణ శ్రీనివాసరెడ్డి కుమారుడు గార్లపాటి శివారెడ్డి ప్రాంతం ఏదైనా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో జిల్లా కాని జిల్లాలో ఒక కుటుంబానికి మానవత్వాన్ని చాటుకుని చేయూతను అందించారు ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల తీగుళ్ల రాజు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో బీద కుటుంబానికి చెందిన అతని కుమార్తెలు చైతన్య, వైష్ణవిల భవిష్యత్తు కోరకు మానవత్వాన్ని చాటుకుని 30 వేల రూపాయలను ఫిక్స్ చేసి ఫిక్స్ బాండ్ అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీద కుటుంబాన్ని ఆదుకోవడం తనకు పుణ్య కార్యంగా అనిపించిందని అన్నారు ఆయన తల్లి గార్లపాటి స్వర్ణ కూడా లేనివారికి సహాయాన్ని అందించి ఆదుకుంటుంది అదే సుగుణాలను ఆమె కుమారుడు శివారెడ్డి పునికిపుచ్చుకున్నాడని పలువురు శివారెడ్డిని అభినందిస్తున్నారు... చేయూతనందుకున్న రాజు కుటుంబ సభ్యులు శివారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు...



## బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు ఘన సన్మానం





పెన్ పహాడ్

మండలంలో ఎంపీడివోగా విధులు నిర్వహించిన జంజానాల వెంకటేశ్వరరావు ఇటీవల బదిలీపై నల్లగొండ మండలానికి వెళ్లడంతో బుధవారం ఆయనను పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది,ఈ జి ఎస్ సిబ్బంది, మర్యాదపూర్వకంగా పూలమాలవేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాను పనిచేసిన 14 నెలల కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు మండల ప్రజలు, సిబ్బందితో తనకున్న అనుబంధాన్ని ఆత్మీయతను గుర్తు చేసుకున్నారు అనంతరం నూతనంగా విచ్చేసిన ఎంపీడీవో ఏ. జానయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని తెలిపారు తధనంతరం నూతన ఏంపిడిఓ కు సిబ్బంది శాలువా కప్పి స్వాగత సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏపీవో రవి,పంచాయితీ కార్యదర్శులు, ఈసీ మహేష్,టిఏ ఏక స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్లు,ఈజిఎస్, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు....

## లయన్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి, దీపారెడ్డిలకు ఘన స్వాగతం

-పలికిన లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ తరపున, అధ్యక్షుడు డా.ఇ.ఎస్.సూర్యనారాయణ మాస్టర్



హైదరాబాద్,

అమెరికాలోని ఫ్లోరిడాలోని ఒరాండోలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320-ఎ గవర్నర్ గా పదవీ ప్రమాణ స్వీకారం చేసి మాతృభూమికి విచ్చేసిన జిల్లా గవర్నర్ లయన్ డా.జి.మహేంద్రకుమార్ రెడ్డి, జిల్లా ప్రథమ మహిళ లయన్ జి.దీపారెడ్డి లకు ఘన స్వాగతం పలికినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ తరపున, అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఇ.ఎస్.సూర్యనారాయణ మాస్టర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని ప్రశంసతో సత్కరించినట్లు చెప్పారు. ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్‌కు సేవ చేయడంలో ఆయన అవిశ్రాంత కృషికి కృతజ్ఞతను తెలియజేశారు. అమెరికా సందర్శనలో సమయంలో పొందిన ఆయన తన అనుభవాలను పంచుకున్నట్లు తెలిపారు. తమ జిల్లా అభివృద్ధి, సేవా కార్యక్రమాలను రూపొందించడంలో ఆయన నిరంతర నాయకత్వం, దృక్పథం కోసం తాము ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు.

## కోతుల బెడద నివారించాలని రోడ్డెక్కిన మహిళలు....!

ఇంటింటికి చందా ఇస్తాం మమ్మల్ని రక్షించండి అంటూ అధికారులకు మోర...?

కోతుల ద్వారా ఇప్పటికే 100 మందికి పైగా గాయాలు....!

జిల్లా అధికారులైన స్పందించాలని వేడుకోలు...?

పెన్ పహాడ్

కోతుల బెడదను నివారించి తమ ప్రాణాలు రక్షించాలని పెన్ పహాడ్ గ్రామంలోని మహిళలు బుధవారం రోడ్డెక్కి నిరసన తెలిపారు సీతారాంపురం కాలనీకి చెందిన గ్రామ మహిళలు రోడ్డుమీద కోతుల బెడదతో బొంబెలుతున్నామని తమ ఆవేదన ఈ అధికారి పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కోతుల వల్ల గ్రామాలలో నివసించే పరిస్థితి లేదని గ్రామంలో ఇప్పటివరకు కోతులు వందమందికి పైగా గాయాల పాలయ్యారని ఫిర్యాదు చేసిన ఏ ఒక్క అధికారికి కూడా పట్టించుకోవటం లేదని ఇది మా పని కాదంటే... మా పని కాదని గ్రామపంచాయతీ, వెటర్నరీ, అటవీ శాఖ అధికారులు ఎవరికి పట్టకుండా వ్యవహరిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామ పంచాయతీలో నిధులు లేకపోతే ఇంటింటికి చందా అయినా ఇస్తాం... కానీ మమ్మల్ని కోతుల బెడద నుండి రక్షించమని మండల అధికారులు పట్టించుకోకపోయినా జిల్లా అధికారులైన పర్యవేక్షణ చేపట్టి కోతులను నివారించాలని లేకపోతే కోతుల చేతుల్లో భలయ్యే పరిస్థితి దాపురించిందని ఆందోళన



చెందుతున్నారు ప్రజా ప్రతినిధులు ఓట్ల కోసమే మా వద్దకు వస్తారు తప్ప మా ఊరిలో ఈ సమస్య ఉంది అంటే ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కన్నెత్తి చూడటం లేదని కంటతడి పెడుతున్నారు ఒక్కసారి జిల్లా అధికారులు మా గ్రామాన్ని సందర్శించి మా గోడు వినాలని ప్రాధేయ పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే ఈ నిరసనలో మహిళలు బత్తిని నాగమణి,నాగిని లక్ష్మమ్మ, పొదిల సమ్మక్క,పొదిల ఆదిలక్ష్మి, నీలకంఠం వసంత, షేక్ మొగలాబి, సైదాబీ, అనసూర్యమ్మ, తదితరులు పాల్గొన్నారు...

# రైతుల సంక్షేమమే ధ్యేయం

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

/సూర్యాపేట:





రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిఅన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ కమిటీ పని చేస్తుందని అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం డైరెక్టర్లతో పలు అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి ఫసియోద్దీన్ (ముక్రం), మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ధారవత్ వీరన్న నాయక్, ఆర్తి కేశవులు, చెన్నోజు నర్సింహ చారి, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, అబ్దుల్ కరీం, మాడ్గుల నవీన్, ఉప్పల సత్యనారాయణ, గోపగాని పెద్ద వెంకన్న, దాసరి తిరుమలరావు, గోగుల పద్మ సత్తిరెడ్డి యూడిసీ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

– బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బానోత్ శ్రీను నాయక్

మోతె:



త్వరలో జరిగే స్థానిక సంస్థ ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బానోతు శ్రీను నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికలపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు అన్ని గ్రామాల్లో సర్పంచ్, ఎంపిటిసి స్థానాల్లో పోటీ చేసేందుకు నాయకులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అన్ని గ్రామాల్లో సర్పంచ్, ఎంపిటిసి స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్యా శంకర్ నాయక్, మండల ఇంచార్జీ బొలిశెట్టి కృష్ణయ్య, పెరుగు మధు, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, సైదా నాయక్, రామచంద్రయ్య, ధర్మారెడ్డి, వెంకన్న, మల్సూర్ నాయక్, నర్సింగ్ నాయక్, గోపగని జానయ్య, నవిలే లింగయ్య, నాగం నాగం వెంకటేశ్వర్లు, మైనంపాటి వెంకట్ రెడ్డి, అన్నం సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని అడ్డుకుంటాం

బిఆర్ఎస్ వి జిల్లా కోఆర్డీనేటర్ కల్లెట్లపల్లి శోభన్ బాబు

కోదాడ:



ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని అడ్డుకుంటామని బిఆర్ఎస్ వి జిల్లా కోఆర్డీనేటర్ కల్లెట్లపల్లి శోభన్ బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని పలు కళాశాలల్లో తెలంగాణ జలాలను ఆంధ్రప్రదేశ్ దోపిడిని అడ్డుకునేందుకు బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు కనబడుతున్నాయని అన్నారు. తెలంగాణ రైతులకు ద్రోహం చేసేలా తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తుందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలను నిర్వహించేందుకు విద్యార్థులను ఐక్యం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం రైతాంగానికి సాగునీరు అందించేందుకు కాళేశ్వరం నుండి నీటిని విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థిలోకం పోషించిన పాత్రను మరల నిర్వహించేందుకు బిఆర్ఎస్వీ సిద్ధంగా ఉందన్నారు. ఈ క్షార్యక్రమంలో బిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు వంశీ, బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు లావుడ్యా బాలాజీ నాయక్, నాని, ఆశీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యం

మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

సూర్యాపేట

:ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా 47వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యం నిర్వహణలో పౌరుల భాగస్వామ్యం, మున్సిపాలిటీ నిర్వహించాల్సిన సేవలు, ప్రజలు అనుసరించవలసిన క్రమశిక్షణాత్మక పద్ధతుల గురించి ఆయన వివరించారు. నిత్యవసర వనరుల వినియోగంలో పొదుపుగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా తడి, పొడి చెత్తను వేరు వేరు చేసిమున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని పేర్కొన్నారు. గృ?హయజమానులు, వ్యాపార సంస్థలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, నల్గొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ డిఇ సత్యారావు, సానిటరీ ఇన్ స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఇ తిరుమలయ్య, ఆర్ఐలు యమ్ డీ గౌసుద్దీన్, ఇండ్ల మనోజ్, యాదగిరి, టీఎంసీ శ్వేత, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, వార్డు ఆఫీసర్ విజయ, వార్డు ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎఐ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ







## దీంతో బీసీ హాస్టళ్లలో జవాబుదారీతనం

## త్వరలోనే యాప్ రూపొందిస్తాం

## అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలి

## ఫేస్ రికగ్నేషన్ ద్వారా విద్యార్థుల హాజరు

## సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్ష

**విజయవాడ,**

:ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు- వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు- హోటల్ లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించు కోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశిరచిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు- వివరించారు. డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు తరుచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతి నెలా అయిదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు. హెచ్ డబ్ల్యూఎస్ లు రాత్రి సమయాల్లో హాస్టళ్లలో తప్పనిసరిగా బస చేయాల్సిందేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. విద్యార్థులను బాధ్యతతో సొంత బిడ్డల మాదిరిగా చూసుకోవాలన్నారు. సన్న బియ్యం భోజనంతో విద్యార్థుల ఆనందంగా కడుపు నింపుకుంటు-న్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.13 కోట్లు వెచ్చించిందని అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నా మన్నారు. ఈ పనులు ఆగస్టు 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్ని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు బిల్లులు అందజేయాలని, దీనివల్ల నిధులు త్వరితగతిన మంజూరు చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ఎ÷-లాంట్లు-, సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, హాస్టళ్ల జవాబుదారీ తనం మరింత పెంచేలా ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియోగించనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. ఏఐ ద్వారా మెనూ అమలు, పరిశుభ్రత పర్యవేక్షణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పర్యవేక్షించనున్నట్లు- తెలిపారు. ఏఐతో హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు- భద్రతతో కూడిన విద్య అందించనున్నట్లు- మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తితో బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పీ4 మోడల్ అమలు చేయనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. మార్గదర్శకులను గుర్తించి, బీసీ హాస్టళ్లను దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. హాస్టళ్లలో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు సాయంగా ముందుకొచ్చే దాతలను గుర్తించాలని మంత్రి సవిత సూచించారు. దాతల ద్వారా సీఎస్ఆర్ నిధులు సేకరించాలన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలని డీబీసీడబ్ల్యూఈవోలను, ఏబీసీడబ్ల్యూఈవోలను మంత్రి సవిత ఆదేశించారు. కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాల అందజేసి, వారి పెంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత తెలిపారు. లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం రూ.1000 కోట్లు- మంజూరు చేసిందన్నారు. మహిళలకు అందజేస్తున్న ఉచిత కుట్టు- శిక్షణ విజయవంతం కావడంపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. త్వరలోనే మహిళలకు కుట్టు- మిషన్లు అందజేయబోతున్నామన్నారు. కేవలం కుట్టు- మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా, వారు తయారు చేసే దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని బీసీ కార్పొరేషన్ అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, 26 జిల్లాలకు చెందిన డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్లు, బీసీ కార్పొరేషన్ ఈడీలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిష్టాత్మక సంస్థల పెట్టుబడులు

## పెట్టుబడులపై మరో ముందడుగు

## విశాఖలో నాలుగు సంస్థల ఏర్పాటుకు అంగీకారం

## సిఎం చంద్రబాబు సమక్షంలో 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం

## భవిష్యత్ పెట్టుబడులకు అనుగుణంగా విశాఖ మాస్టర్ ప్లాన్

**అమరావతి,**

):ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫి, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి



చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు




తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటు-వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ-, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు- చేయడంతో పాటు- సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టు-బడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. సిఫీ -టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ- కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ -టె-క్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ -టె-క్నాలజీస్ లిమి-టె-డ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమి-టె-డ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు- చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ-, ఐటీ-ఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు- చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయిా రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు- చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ- పార్క్ నిర్మాణంలో అనుభవం ఉంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది.

# తెలంగాణలో మహిళల సాధికారతకు ఓ చారిత్రాత్మక మైలు రాయి





అక్షరకలం ప్రతినిధి

ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు
మహిళలు ఆదా చేసుకున్న మొత్తం రూ. 6,680 కోట్లు. లో జరిగిన మహాలక్ష్మి సంబరాల్లో



ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గారు.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి స్పీచ్ పాయింట్స్.. మా ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ గారి పుట్టిన రోజునా అసెంబ్లీ ఆవరణలో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం ప్రారంభించాం ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయి..దాని విలువ 6,680 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారుమహిళలు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారుకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మా ప్రభుత్వం ముందుకు పోతుందిఆర్టీసీ లో మహిళలకు బస్సులు కొనుగోలు చేసి యజమానులను చేసిందివారికి బస్సులు అద్దెకు ఇవ్వడం మరియు పెట్రోల్ బంకులు పెట్టించడం జరిగిందిగతంలో ఆర్టీసీ నిర్వీర్యం అయి ప్రైవేట్ పరం అవుతుందని అన్నారు..కానీ లాభాల్లోకి వచ్చేలా చేశాంహ్యామ్ విధానంలో ప్రతి గ్రామం నుండి మండలానికి మండల నుండి జిల్లా కేంద్రానికి కొత్త డబుల్ రోడ్లు వచ్చే నెలలోనే ప్రారంభిస్తున్నాం..



# బీసీ గురుకుల పాఠశాల సమస్యలు త్వరలోనే తీరుస్తాం......

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి

నాగార్జునసాగర్ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నాగార్జున సాగర్ లో బుధవారం నాడు నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి నాగార్జున సాగర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ,కళాశాల వద్ద 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాదాచారుల వంతెన పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎం జె పి బిసి రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలను సందర్శించిన సందర్భంగా పాఠశాల, కళాశాల లోని సమస్యలను కళాశాల యాజమాన్యం, స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను కళాశాలగా అప్ గ్రేడ్ చేయడం, ఆ తదుపరి డిగ్రీ కాలేజ్ కావటం, పైలాన్ కాలనీలో ఉన్న బీఈడీ కళాశాల తరలిపోవడం వల్ల బి.సి.రెసిడెన్సిల్ పాఠశాల,కళాశాల లో ప్రస్తుతం ఉన్న తరగతి గదులు సరిపోవటం లేదని, బీఈడీ కళాశాల






భవనాన్ని వాడుకునేందుకు అనుమతించాలని, డిగ్రీ కళాశాలకు ఆదనపు తరగతి గదులు కావాలని, ప్రస్తుతమున్న తరగతి గదులకు మరమ్మతులు ,టాయిలెట్స్ చేయించాలని వారు జిల్లా కలెక్టర్ ,ఎం ఎల్ ఏ ల దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పాఠశాల, కళాశాలలోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని ఇందుకు పూర్తి వివరాలతో నివేదిక పంపాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల/ కళాశాలలోని విద్యార్థుల సంఖ్య, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఊర స్పెషల్ ఆఫీసర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ ,ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ ,బి.సి.రెసిడెన్సియల్ పాఠశాలల ఆర్సిఓ స్వప్న, ప్రిన్సిపల్ రవికుమార్,కర్నాటి లింగారెడ్డి , హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైన్స్ ప్రసాద్,ఈర్ల రామకృష్ణ,ఆదాసు విక్రమ్, జంగయ్య, ఉంగరాల శీను, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నందికొండలో ఎమ్మెల్సీ నిధులతో హైమాస్ లైట్లు ....

## మాజీ కౌన్సిలర్ రమేష్ జీ....



అక్షరకలం ప్రతినిధి

నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఐదవ వార్డు ఇందిరాగాంధీ బొమ్మ చౌరస్తాలో మరియు పైలాన్ కాలనీ ఏడవ వార్డు బైపాస్ లో రెండు హైమాస్ట్ లైట్లు మార్చాలని నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి ని మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి కోరగా సానుకూల స్పందించి 4 లక్షల రూపాయల ఎమ్మెల్సీ నిధుల తో బుధవారం నాడు హిల్ కాలనీ ఐదవ వార్డ్ కు 2 లక్షల రూపాయలు , పైలాన్ కాలనీ ఏడవ వార్డుకు 2 లక్షల రూపాయల తో మొత్తం 4 లక్షల రూపాయల హైమాస్ లైట్లు ఏర్పాటు చేయించడం జరిగినది. ఈ సందర్భంగా హిల్ కాలనీ మరియు పైలాన్ కాలనీ వార్డు ప్రజలు ఎమ్మెల్సీ కోటిరెడ్డి కు మెయిన్ సెంటర్లో లైట్లు అమర్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు .

# విద్యాసంస్థల బంద్ విజయవంతం....

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్ బాబు....

అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ లో పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహించారు.ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు.ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు.ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు.ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని కోరారు.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలన్నారు.సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలని అలాగే ప్రతి మండలంలో గురుకులాలు,మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కుర్ర రమేష్,రమావత్ శ్రీధర్, మధు గణేష్ బిక్షం లావణ్య శైలజ స్వప్న శ్రీదేవి కీర్తన మాధవి రాము చింటూ గణేష్ మహేష్ ప్రభాకర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# వైద్యారోగ్య శాఖ పరిధిలో సాధారణ బదిలీలు

## ఉద్యోగసంఘాలకు మినహాయింపులపై స్పష్టత ఇవ్వాలి

## ఇటీవలి బదిలీలపై లెక్కలు తేల్చాలన్న మంత్రి సత్యకుమార్

అమరావతి

వైద్యారోగ్య శాఖ పరిధిలో జరిగే సాధారణ బదిలీల్లో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు మినహాయింపులిచ్చే విషయంపై స్పష్టత ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల సాధారణ బదిలీల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఈ అంశంపై లెక్కలు తేల్చాలని ఆయన కోరారు. మంత్రిత్య శాఖ పరిధిలో ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో నియమాల మేరకు 7,100కి పైగా వివిధ స్థాయిల్లో వైద్యులు, అధికారులు, ఇతర సిబ్బంది బదిలీ అయ్యారు. బదిలీల ప్రక్రియలో భాగంగా 800కి పైగా సిబ్బంది వారివారి స్థానాల్లో కొనసాగారు. ఇందులో సింహ భాగంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమతమ స్థానాల్లో కొనసాగుతున్నారు. జిఎడి మార్గదర్శాల ప్రకారం గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఒకే చోట 9 సంవత్సరాలు కొనసాగవచ్చు. ఈ సాకుతో వారు ఒకే చోట సుదీర్ఘకాలంపాటు- కొనసాగడంపై పలు అభ్యంతరాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ విషయంపై అమలులో ఉన్న నియమాలు, మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఇవి దుర్వినియోగం కాకుండా చూసేందుకు తగు ప్రతిపాదనలను రూపొందించాలని మంత్రి సత్యకుమార్ ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. సాధారణ పాలనా శా(జిఎడి) గుర్తింపు పొందిన 6 ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సాధారణ బదిలీలనుంచి వివిధ స్థాయిల్లో మినహాయింపు పొందారు. కార్మిక చట్టాల పరిధిలో పనిచేసే కొన్ని ట్రేడ్ యూనియన్లు కోర్టు ద్వారా తమ ప్రతినిధులకు మినహాయింపు పొందాయి. వీరికి మినహాయింపు అర్హత లేదని ఒక వాదన ఉంది. వైద్యారోగ్య శాఖ పరిధిలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి కార్యాలయాల్లో వేలాది మంది రెగ్యులర్ సిబ్బంది పనిచేస్తారు. ఈ మూడు స్థాయిల్లో పలు సంఘాల ప్రతినిధులకు మినహాయింపు ఇవ్వాల్సిన పరిస్థితి ఎదురవడంతో ఇతర సిబ్బంది నుండి తీవ్ర అభ్యంతరాలు వెల్లడైయ్యాయి. గుర్తింపు పొందిన సంఘాల ప్రతినిధులకు 9 సంవత్సరాల మినహాయింపును ఇచ్చే విషయంలో వివిధ రకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ మినహాయింపును ఒకే విడతలో ఇవ్వాలా, వేరువేరు కాలాల్లో అన్వయించాలా అన్న అంశంపై స్పష్టత కొరవడడంతో...దీన్ని ఆసరాగా తీసుకొని



కొందరు ప్రతినిధులు 15-20 సంవత్సరాల పాటు- ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారు. తదుపరి సాధారణ బదిలీల్లో ఈ విషయంపై స్పష్టమైన విధానాన్ని అవలంబించడానికి తగు ప్రతిపాదనల్ని రూపొందించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సూచించారు. పలు సంఘాలు బదిలీల నుంచి తమ ప్రతినిధులకు మినహాయింపులు కోరుతున్న నేపథ్యంలో ఆయా అంశాలపై స్పష్టత రూపొందించాలని మంత్రి కోరారు.

అక్షరకలం
APTELRNI No. 2009/27246

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం



నల్గొండ అక్షరకలం ప్రతినిధి

మునుగోడు నియోజకవర్గ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మునుగోడు క్యాంపు కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,టియుడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ముడుపు శ్యామ్ సుందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జాజుల స్వామి గౌడ్, సహాయ కార్యదర్శి దొమ్మాటి కృష్ణ, జర్నలిస్టులు కుంభం ఇంద్రసేనారెడ్డి, మారినేని ప్రభాకర్, దుబ్బా భాస్కర్, రెడ్డిమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ యు దూర విద్యలో ప్రవేశాలు

నల్గొండ అక్షరకలం ప్రతినిధి

ఉస్మానియా విశ్వవిద్యాలయం డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో డిగ్రీ, పీజీ, డిప్లమాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డా. వెల్దండి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.ఏ తెలుగు, సంస్కృతం, ఇంగ్లీష్, ఫిలాసఫీ, సోషియాలజీ, ప్రభుత్వ పాలనాశాస్త్రం, అర్థశాస్త్రం, చరిత్ర, రాజనీతి శాస్త్రం, సైకాలజీ, ఎం. కాం, ఎమ్మెస్సీ గణితశాస్త్రం, స్టాటిస్టిక్స్, ఎం.బి.ఏ, ఎంసీఏ కోర్సులలో చేరుటకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ముప్పై కాంబినేషన్లలో డిగ్రీ కోర్సులు, తొమ్మిది రకాల డిప్లమా కోర్సులు, యోగాలో సర్టిఫికేట్ కోర్సులున్నాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్తులు 15 సెప్టెంబర్ లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం %షుషు.శీబషనవ.అవ్% వెబ్సైట్ ను సందర్శించవచ్చని తెలిపారు. ఇతర వివరాల కోసం 9398673736, 9866977741 నెంబర్లకు కార్యాలయ పని వేళల్లో ఫోన్ చేయవచ్చని తెలిపారు.

# ఎన్ జి కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం



నల్గొండ అక్షరకలం ప్రతినిధి

నాగార్జున ప్రభుత్వ కళాశాలలో 2025-2026 విద్యాసంవత్సరానికి ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పి.జి. సంబంధిత సబ్జెక్ట్ లో కనీసం 55 శాతం మార్కులు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులున్నా చాలునని తెలిపారు. పిహెచ్.డి., నెట్, సెట్ మరియు బోధనానుభావం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగు %-% 6, హిందీ %-% 1, ఉర్దూ %-% 1, బి.బి.ఎ %-% 3, బయోటెక్నాలజీ %-% 1, బిజినెస్ అనాలటిక్స్ %-% 1, వాణిజ్యశాస్త్రం %-% 2, కంప్యూటర్ సైన్స్/అప్లికేషన్స్ %-% 7, డాటా సైన్స్ %-% 1, అర్థశాస్త్రం %-% 2, గణితశాస్త్రం %-% 3, భౌతిక శాస్త్రం %-% 1 రాజనీతిశాస్త్రం %-% 1ప్రభుత్వపాలనాశాస్త్రం %-% 1, స్టాటిస్టిక్స్ %-% 1, జంతుశాస్త్రం %-% 1. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు ఈ నెల 25 సాయంత్రం 5 గంటలలోపు తమ దరఖాస్తులను కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు పదవతరగతి, ఇంటర్మీడియేట్, డిగ్రీ, పిజి పాస్ మెమోలతో పాటు నెట్/సెట్/పిహెచ్.డి. సర్టిఫికెట్లను, ఆధార కార్డు, బోదానానుభవ జిరాక్స్ సర్టిఫికెట్లను జత చేయాలని



నార్కట్ పల్లి ఫ్లైఓవర్ వద్ద బ్లాక్ స్పాట్స్ ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు,షాప్ యజమానులకు సూచనలు. రోడ్డు పై వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం..



# ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని వెంటనే తొలగించాలి




నల్గొండ అక్షరకలం ప్రతినిధి

స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న స్వేరోస్ రాష్ట్ర కో కన్వినర్ అనుముల సురేష్ స్వేరో గారు మాట్లాడుతూ, అస్తవ్యస్తంగా ఎస్సీ గురుకుల పాఠశాలలు మారడానికి కారకురాలైన ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేసారు. మాజీ %జవీ ఖజ=% గారి ప్రభుత్వంలో %=ూ% ప్రవీణ్ కుమార్ సెక్రటరీ గా ఉన్న సమయంలో ఎవరెస్టును ఎక్కిన గురుకులాలు,రేవంత్ పాలనలో అస్తవ్యస్తంగా మారి ఆత్మహత్య లకు అడ్డాలుగా మారాయి అని ఆయన అన్నారు. ఎస్సీ గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి, ఫుడ్ పాయిజాన్ అయి విద్యార్థులు మంచాల భారీ పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది, ఈ సంఘటనలకు కారణమైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో విద్యాశాఖ మంత్రిగా %జవీ% రేవంత్ రెడ్డి గారు సమాధానం చెప్పాలన్నారు. ఎస్సీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే నింపాలి, ఇప్పటివరకు 40% సీట్లను కూడా పూర్తిచేయలేదు. గురుకుల విద్యా వ్యవస్థపై సీఎం రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారు,%ూజ% సామజిక వర్గానికి విద్యా వ్యవస్థను దూరం చేయాలనే కుట్రలో భాగంగా అలుగు వర్షిణి రూపంలో గురుకులాలను చిన్నభిన్నం చేస్తున్నారు. ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రటరీగా ఉన్నప్పుడు గురుకులాల్లో నాణ్యతమైన విద్యా బోధన ఇప్పించటంలో కీలక పాత్ర పోషించారు.దేశంలో కార్పొరేట్ విద్యావ్యవస్థకంటే ఉన్నతంగా గురుకులాలను తీర్చిదిద్దారు, గురుకుల విద్యార్థులను ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తయారు చేసారు. తక్షణమే %జవీ% రేవంత్ రెడ్డి గురుకుల సమస్యలను పరిష్కరించకుంటే స్వేరోస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఉద్యమమే చెప్పాడుతామణి, ఎలాంటి సంఘటనలాకైనా రేవంత్ రెడ్డే భాద్యత వ్యవహారించాలని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు బొజ్జ పాండు,వెంకట్, వసంత్, రాఘవేంద్ర, కిరణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్






నల్గొండ అక్షరకలం ప్రతినిధి

వీరి వద్ద నుండి 25 లక్షల విలువ గల (20) తులాల బంగారు ఆభరణాలు, 1 కేజీ 800 గ్రాముల వెండి ఆభరణాలు మరియు ఒక వెండి చెంబు, పల్లెము(మొత్తం 2.5 కేజీలు),ఒక మోటార్ సైకిల్, రెండు లాప్ టాప్ లు, మౌస్, స్పీకర్, నేరస్తుల యొక్క నాలుగు సెల్ ఫోన్లు . గత సంవత్సర కాలం నుండి తెలంగాణ రాష్ట్రం లోని రాచకొండ, వరంగల్, సైబరాబాద్ కమీషనరేట్ పరిదిలలో మరియు నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో రాత్రి పూట తాళము వేసి వున్న ఇండ్లనే టార్గెట్ గా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న (04) గురు సభ్యులు గల అంతర్ జిల్లా దొంగల ముఠాను జిల్లా %ూౌ% శ్రీ శరత్ చంద్ర పవార్, %ఖూ% గారి ఆదేశాల మేరకు నల్గొండ-%ఀూ% శ్రీ.%ఖ%.శివరాం రెడ్డి గారి పర్యవేక్షణ లో నల్గొండ-%××% టౌన్ సర్కిల్ %జ×% శ్రీ.%ూ%.రాఘవ రావు ఆధ్వర్యం లో నల్గొండ-%××% టౌన్ పోలీస్ స్టేషన్ %ూ×%.సైదులు మరియు వారి సిబ్బంధి చాకచక్యంతో వ్యవహరించి నేరస్తులను పట్టుబడి చేసి వారి వద్ద నుండి విలువైన బంగారు ఆభరణాలు మరియు వెండి నగలు మరియు మోటార్ సైకిళ్ళు, లాప్ టాప్ లు, సెల్ ఫోన్ స్వాధీనము చేసుకొననైనధి.తేది:22-07-2027 నాడు సాయంత్రము 5 గంటలకు నల్లగొండ %××% టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ %%.సైదులు కు వచ్చిన సమాచారము మేరకు నేరస్థులు నల్లగొండ ఆర్టిసి బస్ స్టాండ్ ఎదురుగా వున్న సవేరా లాడ్జ్ లో రూము తీసుకుని అనుమానాస్పదంగా ఉండటముతో నల్గొండ-%××% టౌన్ పోలీసులు నేరస్తులను పట్టు బడి చేసి వారిని అరెస్టు చేసి పైనా తెల్పిన వస్తువులను స్వాధీనము చేసుకొని కేసు నమోదు చేసి విచారించగా! నేరస్తుల నుండి స్వాధీనము చేసుకున్న వస్తువుల వివరాలు :

1.(20) తులాల బంగారు ఆభరణాలు,
2.ఒక కేజీ 800 గ్రాముల వెండి ఆభరణాలు
3.ఒక వెండి చెంబు, పల్లెము.
4 ఒక మోటార్ సైకిల్.
5.రెండు లాప్ టాప్ లు, మౌస్, స్పీకర్, 6. నేరస్తుల యొక్క నాలుగు సెల్ ఫోన్లు

నేరస్తులు నేరం చేయు విధానం (%మీ) :

% పై నేరస్తులు ఆయన %ూ%-3)బాలెం రాజేష్ , %ూ%-4)దస్తర్ బండి షఫీ లు గతములో ఎల్బి నగర్, సరూర్ నగర్, కూకట్ పల్లి, బంజారా హిల్స్ పోలీసు స్టేషన్ పరిధోలో మోటార్ సైకిల్ ధోంగతనాల కేసులలో చర్లపల్లి జైలుకు వెళ్ళి వచ్చినారు.%ూ%-1) ఉబ్బని యోగేశ్వర్ ఏ యోగి తుర్క యంజాల్ లో నివాసముంటూ కారు డ్రైవింగ్ చేసుకుని జీవిస్తుండగా ఇతనికి కార్ డ్రైవింగ్ చేసే క్రమంలో %ూ%-3) బాలెం రాజేష్ మరియు %ూ%-4) దస్తర్ బండ్ షఫీ లు పరిచయము అయినారు. వీరంతా త్రాగుడుకు మరియు విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి సులువుగా డబ్బులు సంపాధించాలని ఉద్దేశంతో రాత్రి సమయంలో దొంగతనలు చేయాలని నిర్ణయించుకొని ఉబ్బని యోగేశ్వర్ ఏ యోగి,తన స్నేహితుడైన %ూ%-2) వల్లూరి యువరాజ్ చంద్ర, సాయి కుమార్, శ్రీకాంత్ లకి ఇట్టి విషయం చెప్పగా గతములో జైలుకు వెళ్ళి వచ్చిన %ూ%-3 మరియు %ూ%-4 మరియు మనోజ్ లు అంతా కలసి దొంగతనాలు చేసినట్లైతే సులువుగా డబ్బులు సంపాదించవచ్చని వీరంధరు కలిసి ఒక్కొక్క సారి ఒక టీం గా వెళ్ళి మొదటిగా ఒక ప్రదేశంలో బైక్ దొంగతనం చేసి అక్కడి నుంచి కొంత దూరంలో రాత్రి సమయంలో తాళం వేసిన ఇండ్లలో దొంగతనం చేసి ఆ తరువాత దొంగతనం చేసిన బైక్ ను దగ్గరలోనే విడిచి పెట్టి దొంగతనం చేసిన సొమ్ముతో హైద్రాబాద్ కు వెళ్ళేవారు. వీరు తెలంగాణ రాష్ట్రం లో రాచకొండ కమీషనరేట్ పరిధిలో (03) హయాత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్టు, మోత్కూరు పోలీసు స్టేషన్ ల పరిధిలో, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని (01) షాద్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో వరంగల్ కమీషనరేట్ పరిధిలో (04) ధర్మసాగర్, ఖాజీపేట మరియు మహబూబ్ నగర్ (01) జిల్లాలోని రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో మరియు నల్లగొండ జిల్లాలోని (14) నల్లగొండ టూ టౌన్-5, నల్లగొండ టౌన్ -2, నల్లగొండ రూరల్-2, చిట్యాల-1, నార్కెట్ పల్లి-2, చండూరు-1, మునుగోడు-1 మొత్తము కలిపి (23) దొంగతనాలకు పాల్పడినారు.ఇట్టి కేసును నల్గొండ-శివరాం రెడ్డి గారి పర్యవేక్షణలో, నల్గొండ-%××% టౌన్ సర్కిల్ .రాఘవ రావు గారి ఆద్వర్యంలో , పట్టిబడి చేసిన నల్గొండ-టౌన్ పోలీస్ స్టేషన్ .సైదులు గారిని, నల్లగొండ రూరల్ %ూ×% సైదా బాబు గారిని మరియు హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజు , కానిస్టేబుల్ లు లావూరి బాలకోటి , శంకర్, జానకిరామ్ యం.ఏ ఫరూక్ లను జిల్లా యస్పీ గారు అబినంధించి రివార్డ్ లు అందజేయడం జరిగింది .




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955